18 వ వసంతంలోకి ...
నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
గురువారం 13 ఫిబ్రవరి 2025 పేజీలు : 9

# కోస్గిలో కేటీఆర్‌ది దొంగ దీక్ష

- ప్రజల్లో టిఆర్ఎస్ ఉనికి కోల్పోతుందని భయంతోనే లేనిపోని ఆరోపణలు
- రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న రూ. 21 వేల కోట్ల రుణమాఫీ చేశాం : ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



తాండూరు రూరల్,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 12): బీఆర్ఎస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని, రోజురోజుకు పార్టీ ఉనికి కోల్పోతుందనే భయంతోనే కేసీఆర్, కేటీఆర్ కోస్గిలో దొంగదీక్ష చేపట్టారని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి విమర్శించారు. బుధవారం తాండూరు మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా రూ.21వేల కోట్ల రుణమాఫీ చేశామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు పరిపాలించినా రూ.10వేల కోట్లే రుణమాఫీ చేసిందన్నారు. కేసీఆర్ ప్రజల్లో వెళ్లి పార్టీ పురోగతిని సాధించాలన్న ఉద్దేశంతో దొంగదీక్ష చేపడుతున్నారని తెలిపారు. ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు రాష్ట్ర ప్రజలు గుణపాఠం చెప్పారని, ప్రజలు బీఆర్ఎస్ ను నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. రైతుల భూములు లాక్కుని రైతులకు రైతులకు అన్యాయం చేసిన ఘనత బీఆర్ఎస్‌కే దక్కిందన్నారు. వికారాబాద్ జిల్లా నవాబుపేట మండలం, మహబూబ్ నగర్ జిల్లా భూత్పూర్ -పరిధిలో 2వేల ఎకరాల భూమిని లాక్కున ఘనత బీఆర్ఎస్‌కే దక్కిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్ర మాలను చూసి ఓర్వలేక కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లే కార్యక్రమాలు మానుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కుల గణన పకడ్బందీగా అమలు చేశామన్నారు. ఎస్సీ వర్గీకరణకు కూడా తాము మద్దతిచ్చామన్నారు. మిగతా 2లో

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం



## - షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 12): పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముదుకు పోతుందని, ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం ఫరూఖ్‌నగర్ మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు ఉన్నా పేదలకు అందాల్సిన సంక్షేమ పథకాలకు మాత్రం ఎప్పటికప్పుడు నిధులు కేటాయిస్తుందన్నారు. అధికారులు లబ్దిదారుల ఎంపికలో జాప్యం చేయరాదని, రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు అందరికీ అందేలా చూడాలన్నారు. ఫరూక్‌నగర్ మండలానికి సంబందించి 168 లబ్దిదారులకు గాను రూ. 1 కోటి 68 లక్షల 19 వేల 488ల విలువ గల చెక్‌లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పార్దసారథి, డిప్యూటి తహశీల్దార్ ఆనంద్ సింగ్, ఎంపిడివో బన్సిలాల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, మండల పార్టీ అద్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, నాయకులు అగ్గనూరి బస్వం, మధురాపురం మాజీ ఎంపిటిసి భార్గవ్ కుమార్ రెడ్డి, పుల్లారెడ్డి, అందె మోహన్, శ్రీనావాస్, జమృద్ ఖాన్, జాంగారి రవి తదితరులు పాల్గొన్నారు.

# బస్టాండ్ ప్రారంభోత్సవాన్ని రద్దు చేసుకున్న మంత్రులు

- సీఎంను కలిసిన భీం భరత్ వర్గం
- పార్టీకోసం కష్టపడ్డా నాయకులకు గుర్తింపు లేదు



చేవెళ్ల, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 12): చేవెళ్లలో రూ.6కోట్లతో నిర్మించిన నూతన బస్టాండ్ ప్రారంభోత్సవానికి రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, తెలంగాణ రాష్ట్ర విప్ పట్నం మహేందర్‌రెడ్డిల చేతుల మీదుగా ప్రారంభం కావల్సిన బస్టాండ్ చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామెన భీంభరత్ వర్గం వ్యతిరేకించడంతో మంత్రుల పర్యటన రద్దు అయ్యింది. పామెన భీం భరత్ తన అనుచరులతో సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి చేవెళ్లలో జరుగుతున్న కాంగ్రెస్ వర్గపోరును వివరించారు. ఇద్దరు మంత్రులు, స్పీకర్ వస్తున్న విషయాన్ని కూడా తమకు తెల్పకపోవడంతో పాటు కష్టకాలంలో పార్టీ కోసం కష్టపడ్డ, నాయకులను విస్మరిస్తూ ఒట్టెందు పోకడలు పోతు పార్టీని నాశనం చేస్తున్నారని తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని తెలిసింది. ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్న అధిష్టానం ఉన్నఫలంగా మంత్రుల పర్యటనను రద్దు చేసినట్లు విశ్వసనీయ సమాచారం. ఓ క్రమంలో కార్యక్రమాన్ని వాయిదా వేయాలని సూచించిన అధిష్టానం మాట లెక్కచేయకుండా అతి కష్టం మీద స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య తన అనుచరులతో కలిసి సాయంత్రం 5:30గంటలకు బస్టాండ్‌ను ప్రారంభించారు. మంత్రుల పర్యటన రద్దు కావడంతో చేవెళ్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో ఏదో జరుగుతుందని పలువురు గుసగుసలాడుకుంటున్నారు.

# మొద్దు నిద్రలో విద్యాధికారి రంగాచారి

- ప్రైవేట్ పాఠశాలల్లో కళ్ళు చెదిరే ఫీజులు
- జీవో 1కి తూట్లు
- అడ్డగోలుగా ఫీజుల వసూలు.. అమలకు నోచుకోని విద్యా హక్కు చట్టం
- నిబంధనలకు నీళ్లు.. లక్షలు వసూళ్లు..
- చదువు కొనలేక తల్లిదండ్రుల విలవిల
- ప్రైవేట్ విద్యాసంస్థల ఇష్టారాజ్యం
- మేడ్చల్ మండలంలోనే సుమారు 20కి పైగా ప్రైవేటు పాఠశాలు
- ఉదాసీన వైఖరిలో మండల విద్యాశాఖ అధికారి రంగాచారి


విద్యా దందా కోరలు చాచింది. రోజురోజుకి విస్తరిస్తున్న కార్పొరేట్ స్కూళ్లు వసూళ్ల పర్వాన్ని కొనసాగిస్తున్నాయి. దోపిడీ కేంద్రాలుగా మారుతున్నాయి. ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాల ధనదాహం తల్లిదండ్రుల్ని పీల్చి పిప్పిచేస్తోంది. డబ్బే ధ్యేయంగా విద్యా విలువల్ని తుంగలోకి తొక్కేస్తున్నారు. ఎల్కేజీ అడ్మిషన్లకే రూ.లక్షలు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ స్కూళ్లలో కనీస సౌకర్యాలు సైతం ఉండవు. పాఠశాలలో విద్యార్థులు ఆడుకోడానికి సరైన ప్లే గ్రౌండ్ ఉండదు. పిల్లలు స్కూల్లోనే తినాలి. దీనికి అదనంగా డబ్బులు చెల్లించాలి. ఒక్క ఫీజుతోనే సరిపోదు ఫీల్డ్ ట్రిప్, ప్రాజెక్టు వర్క్, స్పోర్ట్స్, లాబ్స్, లైబ్రరీ అంటూ అదనపు ఫీజులు వసూలు చేస్తారు. వీటికి రశీదులు కూడా ఉండవు. మేడ్చల్ మండలంలోని ప్రైవేట్ స్కూళ్లలో దోపిడీ ఈ విధంగా కొనసాగుతోంది.






మేడ్చల్,మేజర్‌న్యూస్( ఫిబ్రవరి 12):చదువే వ్యాపారకేంద్రాలుగా తమలాగే తమ పిల్లలు కష్టపడొద్దు. చదువులకు ఎంత ఖర్చైనా ఫర్వాలేదు. వారిని మంచి చదువులు చదివించి.. ఉన్నత స్థానాల్లో నిలపాలనుకుంటున్న తల్లిదండ్రుల ఆశలను మేడ్చల్ మండలంలోని ప్రైవేటు, కార్పొరేట్ స్థాయి బడులు సొమ్ము చేసుకుంటున్నాయి. వేలల్లో ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను మానసికంగా ఆందోళనకు గురి చేస్తున్నారు. విద్యాహక్కు చట్టాన్ని తుంగలో తొక్కి నిబంధనలు పాటించడం లేదు. ఇంత జరుగుతున్నా విద్యాశాఖ ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తుండడం, మండల విద్యాశాఖ అధికారి సదరు పాఠశాలల వైపు కన్నెత్తి చూడక పోవడం ఆందోళన కలిగించే విషయం. 6 నుంచి 14 ఏళ్లలోపు పిల్లలంతా బడిలో చేరి ఉచితంగా చదువుకోవాలనే ఉద్దేశంతో 2009 ఆగస్టు 27న కేంద్ర ప్రభుత్వం 'ఉచిత నిర్బంధ విద్యా బాలల హక్కు చట్టం' రూపొందించింది. ఎంతో ఉన్నతమైన ఈ చట్టం అపహాస్యం అవుతోంది. ఈ విషయాన్ని అధికారులు మరిచి పోవడం విస్మయానికి గురిచేస్తోంది. మిగతా 2లో

## ఘనంగా చీకటి వెంకటేశ్వర స్వామి కళ్యాణం



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఫిబ్రవరి 12): కందుకూరు మండలంలోని పులిమామిడి గ్రామంలో స్వయంభు శ్రీ చీకటి వెంకటేశ్వర స్వామి లక్ష్మి సహిత కళ్యాణ మహోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. వేద బ్రాహ్మణులు, పండితుల మంత్రోచ్ఛారణలతో, భాజీభంత్రీల మధ్య భక్తులు గోవింద నామస్మరణతో కళ్యాణ మహోత్సవాన్ని పూజారులు మొకిరాల బాస్కర్ శర్మ, రాజశేఖర్ శర్మలు కన్నుల పండువగా నిర్వహించారు. కళ్యాణమహోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తిలకించారు. కళ్యాణంలో ఎంపీడీవో సరిత, పంచాయతీ కార్యదర్శి పానుగంటి రాజు గౌడ్, అధికారులు, గ్రామ పెద్దలు బుక్క పాండురంగారెడ్డి, ఆనేగౌని దామోదర్ గౌడ్, పాపగళ్ల రవీందర్, పాపగల్ల వెంకటేష్, మహేందర్‌రెడ్డి, పాపగల్ల మహేష్,యాదయ్య, భక్తులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థ ఎన్నికల్లో బీఆర్ఎస్ చాటుతాం

★నియోజకవర్గం కార్యదర్శి సామ మహేందర్‌రెడ్డి



కందుకూరు, మేజర్ న్యూస్( ఫిబ్రవరి 12): తెలంగాణలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటుతుందని మహేశ్వరం నియోజకవర్గం కార్యదర్శి సామ మహేందర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బుధవారం ఆయన పత్రిక ప్రకటనతో తెలుపుతూ..గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి కనపడుతుందని, మహేశ్వరం నియోజకవర్గంలో మాజీమంత్రి, స్థానిక ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి కోట్ల రూపాయలతో పల్లెల్లో అభివృద్ధికి కృషి చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు గడుస్తున్న గ్రామాలలో అభివృద్ధి కుంటుపడి ఎక్కడవేసిన గొంగలి అక్కడే అన్న చందనంగా ఉందన్నారు. ఇప్పటికిప్పుడు స్థానిక ఎన్నికలు నిర్వహిస్తే బీఆర్ఎస్ సత్తాచాటి చూపుతుందన్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ నాయకత్వంలో స్థానిక ఎన్నికలకు సమాయత్తమవుతామన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో కందుకూరు, మహేశ్వరం మండలాలలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, రెండు జడ్పీటీసీలు కైవసం చేసుకోవడానికి కార్యకర్తలు, నాయకులు సిద్దంగా ఉన్నారని మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు.

## బీజేఎంసీ మూడవ డివిజన్‌లో సమస్యలు తెలుసుకున్న జలమండలి జీఎం మహేందర్‌నాయక్



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 12) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మూడవ డివిజన్‌లో ప్రజలకు మంచినీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని మాజీ కార్పొరేటర్ సంతోషి రాజిరెడ్డి జలమండలి జీఎం మహేందర్ నాయక్‌ను కోరారు. బుధవారం కార్పోరేషన్ పరిధిలోని మూడవ వార్డులో నీటి సమస్యలపై ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న నీటి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కార్పోరేషన్ పరిధిలో ప్రజలకు మంచినీటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని నీటి సదుపాయాన్ని కల్పిస్తామన్నారు. అనంతరం మాజీ కార్పొరేటర్ మాట్లాడుతూ.. వేసవి కాలంలో నీటి సమస్య మరింత పెరగనుందని అన్నారు. ఈ మేరకు ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు.

## మొద్దు నిద్రలో విద్యాధికారి రంగాచారి

**మొదటిపేజీ తరువాయి...** ప్రవేటు విద్యాసంస్థలకు జీవో నంబర్ 1 ఫీజుల నియంత్రణకు రాష్ట్ర ప్రభుత్వం 15 ఏళ్ల క్రితం జారీ చేసిన జీవో నంబర్ 1 అటకెక్కింది. పదేళ్ల క్రితం మండలంలో ఒకటి రెండు మాత్రమే ప్రైవేట్ విద్యా సంస్థలు ఉండగా ప్రస్తుతం వీధికొకటి వెలిశాయి.

పాఠశాల విద్యను శాసించే స్థాయికి వీటి కార్యకలాపాలు విస్తరించడం ఆందోళన కలిగిస్తోంది. మేడ్చల్ మండల కేంద్రంలో కొన్ని ప్రైవేటు పాఠశాలలు ఎల్కేజీ, యూకేజీలకు ఏడాదికి రూ.30 వేల వరకు ఫీజు వసూలు చేస్తుండటం గమనార్హం. పుస్తకాలు, యూనిఫాం, అవసరం ఉన్నా లేకున్నా పాఠశాలల్లో నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాల పేరిట అదనంగా మరో రూ.10 వేలు ఖర్చవుతోంది. ఒకటి నుంచి 7వ తరగతి వరకు హాస్టల్ అయితే రూ.50 వేల నుంచి రూ.70 వేల వరకు ముట్టజెప్పాల్సిందే. వీటితో పాటు పుస్తకాలు, ఇతర ఖర్చులకు రూ.20 వేలు వసూలు చేస్తున్నారు. స్థానికంగా పేరుగాంచిన పాఠశాలల్లో ఫీజులు వింటే తల్లిదండ్రులకు పట్టపగలే చుక్కలు కనిపిస్తున్నాయి. అడ్మిషన్ల పేరిట యథేచ్ఛగా డొనేషన్లు వసూలు చేస్తున్నా అడిగే నాథుడే కరువయ్యాడు. తరగతిని బట్టి అడ్మిషన్ ఫీజు రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు ఉంటోంది. వాస్తవానికి ఈ ఫీజును పాఠశాలల్లో పేరెంట్స్ కమిటీలో చర్చించి అనుమతి తీసుకోవాల్సి ఉంది. దానిని డీఈవో దృష్టికి తీసుకెళ్లి వసూలు చేసుకోవాలనే నిబంధన ఉంది. ఎక్కడా ఈ నిబంధనలు అమలుకు నోచుకోవడం లేదు. మేడ్చల్ మండలంలోని కొన్ని పాఠశాలలకు మైదానాలు,పార్కింగ్ స్థలాలు లేవనేది అధికారులకు తెలియనిది కాదు. విద్యార్థులకు తగినన్ని మరుగుదొడ్లు ఏర్పాటు చేయడంలోనూ యాజమాన్యాలు నిర్లక్ష్యంగావ్యవరిస్తున్నాయి. అర్హులైన బీఈడీ, డీఈడీ ఉపాధ్యాయులు, ఎంఈడీ చేసిన ప్రధానోపాధ్యాయులను నియామించాల్సి ఉన్నా ఎక్కడా వీరి ఊసేలేదు.

## కోస్గిలో కేటీఆర్‌ది దొంగ దీక్ష

**మొదటిపేజీ తరువాయి...** కులగణనను అప్పట్లో కాంగ్రెస్ ప్రభుత్వం 1935లో కులగణన చేపట్టిందని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 14నెలల వ్యవధిలో కులగ ణన ప్రక్రియ మొదలుపెట్టి కులగణన సర్వే నిర్వహించామన్నారు. ఇప్పటికైనా కేటీఆర్ ధర్నాలు, దొంగదీక్షలు మానుకోవాలని ఎమ్మెల్యే హితువు పలికారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ రాష్ట్ర పీసీసీ కార్యదర్శి ధారాసింగ్, డీసీసీ ఉపాధ్యక్షుడు రవిగౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెర్నె నాగప్ప, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉత్తంచంద్, రాజ్ కుమార్, శరణుబసప్ప, వడ్డె శ్రీనివాస్ తదితరులున్నారు.

## ప్రజల సమస్యలపై కమిషనర్ శ్రీదేవికి వినతి పత్రం....

మణికొండ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 12): మణికొండ మున్సిపల్‌లోని పలు అంశాలపై ఉన్న సమస్యలను ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అధ్యక్షులు సీతారాం దూళిపాళతో పలువురు నాయకులు కలిసి మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ మరియు కమిషనర్ శ్రీదేవికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మణికొండ మున్సిపల్ లోని 350మంది సఫాయి కార్మికులు ఉన్నారని వారికి గత 2023 నుండి జీత భత్యాలు పెరగని కారణంగా నిత్యావసర సరుకులు పెరిగి తీవ్ర అవస్థలు పడుతున్నారని అన్నారు. అలాగే సాధారణ సెలవులు సంవత్సరానికి 15 ఇవ్వాలని వాటికి కూడా సరిగ్గా ఇవ్వడం లేదని అన్నారు. పురపాలక సంఘం 230కోట్లు స్టాంపు డ్యూటి ద్వారా వచ్చిన బడ్జెట్ దృష్టిలో ఉంచుకొని రోడ్లు మరమ్మత్తులు రోడ్లు వెడల్పు మరియు కొత్త రోడ్లను వేస్తూ, హైటెన్షన్ లైన్ల కింద అల్కాపూర్ టౌన్షిప్, నార్సింగ్ సెక్షన్ వెంకటేశ్వరకాలనీలలో చెపట్టాలని కొరడం జరిగింది. రోడ్లు వెడల్పు చేసే సమయంలో వీధి వ్యాపారులను దృష్టిలో ఉంచుకొని వారికి పురపాలక సంఘమే షాపులు నిర్మించి భువనేశ్వర్ మున్సిపల్ కార్పొరేషన్ వారు నిర్వహిస్తున్న తీరుగా ఇక్కడ కూడా వారికి షాపులు ఇవ్వాల్సిందిగా కొరారు. ఈ కార్యక్రమంలో కుంభగళ్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, పట్లోళ్ల రూపారెడ్డి, అందె లక్ష్మణ్‌రావు, ఉపేందర్ నాథ్‌రెడ్డి, గౌరుకంటి విఠల్, సంఘం శ్రీకాంత్, బోడ్డు శ్రీధర్, ఆరిఫ్‌మహమ్మద్, సుమనళిని, భానుచందర్, సయ్యద్ రఫిక్, అశ్వక్‌అలీ, రవిసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్‌ను అందుకున్న కోడిచెర్ల రమేష్‌ను సత్కరించిన పాల్వాయి శ్రీనివాస్ నాయీ.....


సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గత 18 ఏళ్లుగా గ్రుడ్డి,దివ్యాంగులకు, అనాథలకు, లెప్రసీ,వృద్ధాశ్రమాలకువెళ్ళి వారికి ఉచితంగా గుండు గీయడం,కట్టింగులను చేసినందుకుగాను డాక్టరేట్‌ను అందుకున్న కోడిచెర్ల రమేష్ నాయీని బుధవారం గుడిమల్కాపూర్‌లోని తెలంగాణ నాయీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర కార్యాలయంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాల్వాయి శ్రీనివాస్ నాయీ శాలువాకప్పి ఘనంగా సత్కరించి, అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాల్వాయి శ్రీనివాస్ నాయీ మాట్లాడుతూ కోడిచెర్ల రమేష్ తన కుల వృత్తిని చేసుకుంటూ అనాధ ఆశ్రమాలకువెళ్ళి సేవా కార్యక్రమాలను గుర్తించి,సౌత్ ఆఫ్రికా యూనివర్సిటీవారు,మనం ఫౌండేషన ఫౌండర్ డా. చక్రవర్తిద్వారా డాక్టరేట్‌ను అందుకోవడం నాయీ బ్రాహ్మణుల జాతికే ఎంతో గౌరవం తీసుకువచ్చినందుకు కోడిచెర్ల రమేష్‌ను అభినందిస్తున్నట్లు ఆయన చెప్పారు. అనంతరం కోడిచెర్ల రమేష్ మాట్లాడుతూ తాను చేపట్టిన సేవా కార్యక్రమాలే తనకు డాక్టరేట్‌ను అందుకునేందుకు ఎంతో దోహదం చేసిందన్నారు.

## మందకృష్ణ మాదిగకు శుభాకాంక్షలు తెలిపిన ఖానాపూర్ ఎమ్మార్పీఎస్ నాయకులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 12) : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ కృషి ఫలితంగా వర్గీకరణ సాధ్యమైందని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్లగారి గణేష్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పెద్దపుల్లి కృష్ణలు అన్నారు. బుధవారం ఖానాపూర్ ఎమ్మార్పీఎస్ కమిటీ అధ్యక్షులు పెద్దపుల్లి శంకర్ ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈమేరకు ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మందకృష్ణ మాదిగ తలచిన విధంగానే వర్గీకరణ సాధ్యమైందన్నారు. ఆయన సేవలను గుర్తించిన ప్రభుత్వం పద్మశ్రీ అవార్డును సైతం ప్రకటించడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య సలహాదారులు లింగంపల్లి దేవదాస్, డప్పు రాకేష్, రామేశ్వరం దేవదాస్, హెచ్ భిక్షపతి, సి.గోపాల్, కమిటీ సభ్యులు డప్పు రవీందర్, డప్పు కృష్ణ, ఆర్.పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## నార్సింగి వట్టినాగులపల్లిలో ఘనంగా మహా శివపడిపూజ




గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 12) : ఆ మహా శివుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని గురుస్వామి సురేష్ అన్నారు. బుధవారం నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని వట్టినాగులపల్లిలో మహా శివుడి పడిపూజను నిర్వహించారు. అనంతరం భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వట్టినాగులపల్లి స్వాములు కిషోర్ యాదవ్, గణేష్ సింగ్, నవీన్ కుమార్, శంకర్ ముదిరాజ్, బాపన్ సాయి, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## చిలుకూరు బాలాజీ టెంపుల్ అర్చకుడు రంగరాజన్ పై దాడి చేసిన వ్యక్తులు అరెస్ట్




మొయినాబాద్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 12) రామరాజ్యం స్థాపిస్తున్నామని వారి కావాల్సిన ఆర్థిక వనరులు చిలుకూరు బాలాజీ టెంపుల్ అర్చకులు రంగరాజన్ సమకూర్చాలని శుక్రవారం అర్చకుడి పై దాడి చేసిన ఘటనకు సంబంధించిన 14 మంది నిందితులను అరెస్టు చేశామని మొయినాబాద్ సీఐ పవన్ కుమార్ రెడ్డి తెలిపారు బుధవారం ఆయన పత్రికా ప్రకటన లో మాట్లాడుతూ శుక్రవారం చిలుకూరు బాలాజీ టెంపుల్ అర్చకులు రంగరాజన్ పై కొందరు వ్యక్తులు రామరాజ్యం స్థాపిస్తున్నాం అందుకు కావలసిన ఆర్థిక వనరులు సమకూర్చాలని తమకు సహకరించాలని అర్చకుడి పై దాడి చేశారని రంగరాజన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగిందని 14 మంది వ్యక్తులను అరెస్ట్ చేశామని తెలిపారు అందులో భద్రాచలం శ్రీకాకుళం వరంగల్ జిల్లాలకు సంబంధించిన వ్యక్తులు ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు ఈ కేసులో బడవతు శ్రీనివాస్ (35) షేక్ పేట్ దేవి రెడ్డి వీరబాబు( 43) రేగనమూర్తి (46) జలపాల గోవిందరావు (46) లక్కోజి వెంకటరమణ (51) ముప్పిడి వెంకటరమణ (51) వీరు పక్క రాష్ట్రంలోని ఆంధ్రప్రదేశ్లో ఉన్నట్లు గుర్తించి వారిని మొయినాబాద్ పోలీస్ స్టేషన్కు తీసుకు రావడం జరిగిందన్నారు మరికొందరు వ్యక్తులు ఉన్నారు పూర్తి విచారణ చేపట్టి రిమాండ్ చేయడం జరుగుతుందని పోలీసులు తెలిపారు.

# ఇలాంటి విద్యాసంస్థలు ఏర్పాటయ్యింది మాలాంటి తల్లుల కడుపుకోత కోసమేనా...

- మీ ఫీజుల కోసం మా పిల్లలు చచ్చిపోవాలమ్మ
- మిమ్మల్ని నమ్మినందుకు నా కూతుర్ని చేతులారా చంపుకుంటున్న..
- ఒక్క స్టూడెంట్ ఫీజు కట్టకపోతే ఎన్ని కోట్లు నష్టం వస్తదమ్మా
- పిల్లలను తల్లిలా చూసుకోవాలి
- నాలా మీ పిల్లలను చంపుకోకండి తల్లులారా అంటు కన్నీటి పర్యాంతరమైన అఖిల తల్లి కమల


రోదిస్తూ కుప్ప కూలిన తల్లి కమల


అఖిల ఫైల్ ఫోటో


ఉరి వేసుకుని ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించి మృత్యువుతో పోరాడి మృతి చెందిన అఖిల

**మేడ్చల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 12):** విద్యాబుద్ధులు నేర్చుకునేందుకు పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు విగతజీవులుగా మారి తల్లిదండ్రులకు కన్నీరు మిగిలిస్తున్నారు. యాజమాన్యాల చదువుల ఒత్తిడి, మార్కుల టెన్షన్, సకాలంలో ఫీజులు వెంటనే చెల్లించాలని మానసికంగా ఒత్తిడి చేయడంతో విద్యార్థులు వరుసగా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇందుకు ఉదాహరణ మేడ్చల్ పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో జరిగిన సంఘటన. ఫీజు చెల్లించలేదని పాఠశాల ప్రిన్సిపాల్ అందరి ముందు విద్యార్థినితో అవమానకరంగా మాట్లాడటంతో ఆత్మహత్యాయత్నం చేసుకోగా తీవ్ర అస్వస్థతకు గురై బుధవారం సాయంత్రం మృతి చెందింది. బాధితుల కథనం ప్రకారం... మేడ్చల్ పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో కమల, వెంకటేశ్వర్లు దంపతులు కవల పిల్లలు అఖిల(18), విక్రంలు 10వ తరగతి చదువుతున్నారు. వారి ఇద్దరివి రూ.90వేలు ఫీజు చెల్లించాల్సి ఉండగా అందులో రూ. 10 వేలు మాత్రమే చెల్లించారు. మిగతా డబ్బులు చెల్లించడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ పాఠశాల యాజమాన్యం పెట్టే ఇబ్బంది భరించలేక వెంకటేశ్వర్లు, కమల కుమారుడు విక్రం మానసిక సమస్యలు వదులుకోవడంతో చికిత్స నిమిత్తం బంజారాహిల్స్ లోని ఆశ ఆసుపత్రిలో డాక్టర్ చైతన్య వద్ద చికిత్స పొందుతున్నాడు. చికిత్స కోసమే ఉన్న డబ్బులు ఖర్చు కావడంతో ఫీజు చెల్లించలేని పరిస్థితి ఏర్పడింది. ఈ నెల 8వ తేదీన అఖిల పాఠశాలకు వెళ్లగా ప్రిన్సిపాల్ రమాదేవి తోటి విద్యార్థుల ముందు అవమానించినట్లు పదవ తరగతి పరీక్షలు దగరికి వచ్చాయని, ఫీజు కట్టాలని గట్టిగా మందలించింది. దీంతో మనస్థాపానికి గురైన అఖిల స్కూల్ నుంచి ఇంటి వరకు ఏడుస్తూ వచ్చింది. తల్లిదండ్రులకు ఈ విషయం చెప్పకుండా వాచ్మెన్ పోలమ్మతో ఫీజు కోసం తనను ప్రిన్సిపాల్ మేడం టార్చర్ చేస్తున్నారని చెప్పుకొని ఏడ్చింది. తిరిగి పాఠశాలకు వెళితే అవమానం తప్పదని భావించిన అఖిల సోమవారం పాఠశాలకు వెళ్లలేదు. మంగళవారం తల్లి ఇంట్లో ఉండగానే అఖిల వేరే గదిలోకి వెళ్లి గడియ వేసుకుంది. ఎంత సేపటికి బయటికి రాకపోవడంతో తల్లి కమల పక్కన ఉన్న కిటికీలో నుంచి చూడగా ఫ్యాన్ ఉరేసుకున్నట్టు గుర్తించింది. వెంటనే స్థానికుల సహాయంతో తలుపును బలవంతంగా తెరిచి, కిందికి దింపారు. అప్పటికే పరిస్థితి తీవ్ర స్థాయికి చేరడంతో స్థానికంగా ఉన్న సంప్రద ఆస్పత్రిలో ప్రాథమికంగా చికిత్స అందజేశారు. అయితే పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం అదే రోజు సాయంత్రం సికింద్రాబాద్‌లో ఉన్న యశోద ఆస్పత్రికి తరలించగా ఐసీయూలో చికిత్స పొందుతున్న సమయంలో మూడు రోజులు గడిస్తే గానీ ఏమి చెప్పలేదని వైద్యులు వెల్లడించినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. బాలిక తల్లి, కుటుంబ సభ్యులు బుధవారం ఉదయం పాఠశాలకు అఖిల తల్లి కమల, కుటుంబ సభ్యులు పాఠశాలకు చేరుకున్నారు. ప్రిన్సిపాల్ రమాదేవితో పాటు యాజమాన్యాన్ని నిలదీశారు. తన కూతురు ఉరేసుకోవడానికి మీరే కారణమని, తన కూతురుకు ఏమన్న అయితే ప్రాణాలు తీసుకువచ్చి ఇస్తారా అని రోదించింది. రెండేళ్ల నుంచి తన పిల్లలు ఈ పాఠశాలలో చదువుతున్నారని, కొద్ది రోజుల కిందట కొడుకు విక్రంకు ఇంగ్లిషులో మార్కులు తక్కువగా వచ్చాయని పాఠశాల యాజమాన్యం మానసికంగా వేధించడంతో విక్రం మానసిక సమస్యతో ఇబ్బందుల పాలవుతున్నాడని ఆరోపించారు. పాఠశాలకు కూడా రావడం లేదని తెలిపారు. తనను చూసుకోవడానికి ఉద్యోగం మానేశానని తెలిపారు. ఉద్యోగం మానేయడం, వైద్యం కోసం డబ్బులు ఖర్చు చేస్తుండడంతో ఒకరి సంపాదన సరిపోలేదని తెలిపారు. దీంతో తాము సరియైన సమయంలో ఫీజులు చెల్లించలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజు చెల్లించేందుకు లోన్ తీసుకుంటున్నామని, రాగానే మొత్తం చెల్లిస్తామని పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవికి గతంలో చెప్పామని తెలిపారు. ఇరుగు పొరుగు వారితో ఫీజు కోసం ప్రిన్సిపాల్ వేధిస్తున్నారని చెప్పుకొని, బాధపడిందని చెప్పారు. ఆర్థిక పరిస్థితి బాగలేక ఒక విద్యార్థి ఫీజు చెల్లించకపోతే నష్టం వస్తుందా అని ఆమె ప్రశ్నించారు. ఇక్కడ ఫీజు కోసం టార్చర్ పెడుతున్నారని, పేద తల్లిదండ్రులు ఇలాంటి పాఠశాలల్లో తమ పిల్లలను చదివించి చంపుకోవద్దంటూ ఆమె విలపించారు.

**పాఠశాల ముందు ఎస్ఎఫ్ఎస్ఐ ఆందోళన :**

యాజమాన్యం తీరుతో విద్యార్థిని బలవన్మరణానికి పాల్పడిందన్న విషయం తెలుసుకున్న ఎస్ఎఫ్ఎస్ఐ కార్యకర్తలు ఆందోళన దిగారు. పాఠశాల ముందు బైఠాయించి, యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విద్యార్థినికి న్యాయం చేయాలని, విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## సేవాలాల్ జయంతి ఉత్సవాలకు సీఎం రేవంత్‌రెడ్డికి ఆహ్వానం


సీఎం రేవంత్‌రెడ్డికి ఆహ్వాన పత్రిక అందించిన సేవాలాల్ మహారాజ్ ఉత్సవ కమిటీ

కొడంగల్, ఫిబ్రవరి 12 (మేజర్ న్యూస్): గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలకు సీఎం రేవంత్‌రెడ్డిని ఆహ్వానించారు. బుధవారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డిని ఉత్సవ కమిటీ అధ్యక్షుడు శివచౌహన్, ప్రధాన కార్యదర్శి, తాజా, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ శంకర్‌నాయక్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి ఈ నెల 15న కొడంగల్‌లో నిర్వహించే సేవాలాల్ జయంతి ఉత్సవాలకు రావాలని ఆహ్వాన పత్రిక అందించారు. ఈ కార్యక్రమంలో దుద్యాల మండలం ఎస్టీ సెల్ రవినాయక్, తాజా, మాజీ సర్పంచ్ రెడ్యానాయక్, బాపల్లి సంతోష్, రాంచందర్, భానునాయక్, రాములునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కీసర మండల కాంగ్రెస్‌లో కీలక మార్పులు

### – చీర్యాల గ్రామ అధ్యక్షుడిగా రామిడి సుమన్ రెడ్డి




కీసర,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి, 12):కీసర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోలా కృష్ణా యాదవ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరించిన కారణంగా చీర్యాల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారి మధుని పదవి నుంచి తొలగించారు. అతని స్థానంలో గ్రామ కార్యదర్శిగా ఉన్న రామిడి సుమన్ రెడ్డిని బుధవారం తాత్కాలిక అధ్య క్షుడిగా నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ మార్పు పార్టీ శ్రేణుల్లో విస్తృత చర్చకు దారితీసింది.

# కీసరగుట్ట శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి

### ఆలయ ట్రస్ట్ బోర్డ్ సభ్యులుగా రాపోలు శంకరయ్య ప్రమాణస్వీకారం

కీసర, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 12)ః

కీసరగుట్ట శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి ఆలయ ట్రస్ట్ బోర్డ్ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన బోడ్డుప్పల్ వాసి మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ కాంగ్రె స్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాపోలు శంకరయ్య కీసరగుట్టలో ప్రమాణస్వీకారం చేశారు. ఈ మేరకు ఆయనకు బోడ్డుప్పల్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ నేతలు పలు వురు, వివిధ పార్టీల అభిమానులు పెద్ద ఎత్తున చేరుకొని శాలువలతో ఘన సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ విప్ పట్నం మహేం దర్ రెడ్డి, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, కాంగ్రెస్ టీపీసీసీ ఉపాధ్య క్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, కీసరగుట్ట ఆలయ చైర్మన్ తటాకం నారాయణ శర్మ, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ బి.బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, బోడ్డుప్పల్ మాజీ కార్పొరేటర్ చీరాల నరసింహ, ఉప్పల్ డివిజన్ దళిత రత్న అవార్డు గ్రహీత చిలుగురి శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకు లు ఉపేందర్, దానగాళ్ళ శ్రీనివాస్, రాపోల్ కుమార్, రాపోలు రాము, నాగోలు నరేష్ కుమార్, రాపోలు రాకేష్, రాపోలు పవన్ కుమార్, మేడ్చల్ నియోజకవర్గ జర్నలి స్ట్ యూనియన్ జనరల్ సెక్రెటరీ కర్రె గణేష్, రామగాళ్ల నర్సింగ్ రావు (చంటి), ఇటికాల కుమారస్వామి, కడిగాళ్ల రాజులతో పాటు తదితరులు పాల్గొన్నారు.





**బహిరంగ ప్రకటన**

ఇందుములంగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా..!

వికారాబాద్ జిల్లా పూడూరు మండలం చన్గోముల్ గ్రామానికి చెందిన 1. బంగాడి జీవన్ ఖాన్ తండ్రి హాసన్ ఖాన్‌కు చన్గోముల్ గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 182/1లో ఎకరాలు 0.26 గుంటలు కలదు. 2. బంగాడి జాంగిర్ ఖాన్ తండ్రి హాసన్ ఖాన్ లకు చన్గోముల్ గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 182/2 ఎకరాలు 0.26 గుంటలు కలదు.మొత్తం ఇద్దరూ అన్నదమ్ములకు కలిపి 1.12 గుంటల భూమి కలదు.అట్టి మొత్తం భూమి విస్తీర్ణం 1ః12 గుంటల భూమిని జామకాయల చైతన్య తండ్రి జ్ఞానేశ్వర్ ఇంటి నెంబర్ 8-1-75/ఎ/6 దత్తాత్రేయ నగర్, షేక్‌పేట్,హైదరాబాద్ వాస్తవ్యుడు కోనుగోలు చేస్తున్నారు.కావున అట్టి భూమి పై ఎవరికైనా అభ్యంతరాలు ఉన్న,కోర్టు కేసులు ఉన్న ఈ నెంబర్లకు సెల్ నెంబర్ః 9177011256, 9849898438 సంప్రదించగలరు.

IN THE COURT OF THE HON'BLE IIND ADDL. SENIOR CIVIL JUDGE-CUM-IIND ADDL. CHIEF JUDICIAL MAGISTRATE RANGA REDDY DISTRICT AT :LB NAGAR
O.S.NO. 756 OF 2024

Between:
Chitram Anil Kumar, and others ...Plaintiffs
and
1. The Tahsildar, Saroornagar Mandal, Ranga Reddy District, and another
2. All Concerned ... Defendants

To,
All Concerned (Defendant in O.S. No. 756 of 2024)

NOTICE

Please take notice that Chitram Anil Kumar and four others (Plaintiffs) have filed the above suit for Declaration to declare the plaintiffs as legal heirs of their deceased mother Smt. C. Lalitha Devi who expired on 16.05.2023, in respect of Suit schedule property bearing Plot No. 5 in Sy. No. 1 admeasuring 206 sq. yds or 172.2 sq. mts situated at Saroor nagar (V) & (M), R.R. District and bounded by: North: 30' feet wide road; South: Neighbour's plot; East: Plot No. 6; and West: Part of Plot No. 5. You are requested to appear before the above court on 20.02.2025 at 10:30 am., in O.S. No. 756 of 2024 before the Hon'ble IInd Addl. Senior Civil Judge-Cum-IInd Addl. Chief Judicial Magistrate Ranga Reddy District at L.B. Nagar, without fail otherwise you will be set ex-parte and the matter will be decided in your absence.

Dated: 11.02.2025
Place: Hyderabad

// By order of the Court //
M.A. MUJEEB *LL.M.* HIGH COURT
Panel Advocate Khadi & Village Industries Commission, Ministry of MSME, Govt. of INDIA,
Mobile : 939 48 00 442 Office: 040-23303609

# కన్నుల పండువగా వేణుగోపాల స్వామి కళ్యాణం





మంచాల, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 12) : మండలంలోని ఆరుట్ల గ్రామంలో బుధవారం శ్రీ వేణుగోపాల స్వామి, రుక్మిణి, సత్యభామల కళ్యాణం వైభవంగా జరిగింది. దేవాలయ పురోహితుడు శ్రీధర్ పంతులు ఆధ్వర్యంలో బాజాభజంత్రీలు, వేదమంత్రాల నడుమ కళ్యాణం కనుల పండువగా నిర్వహించారు. కళ్యాణానికి మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కళ్యాణం సందర్భంగా కళ్యాణ మండపంతో పాటు ఆలయాన్ని కొబ్బరి, మామిడి తోరణాలతో పాటు వివిధ రకాల పూలతో అందంగా అలంకరించారు. ముందుగా దేవతల విగ్రహాలకు శుద్దజలం, పంచామృతంతో అభిషేకం చేశారు. కళ్యాణం అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. కళ్యాణాన్ని తిలకించేందుకు పెద్ద ఎత్తున గ్రామస్థులు తరలివచ్చారు. అనంతరం దేవాలయ ఆవరణలోభక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, వివిధ పార్టీల నాయకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యావాలేంటిర్ గౌరవ వేతనం అందజేత : వైస్ఎంపిపి రాజేష్ పటేల్



కొందుర్గు, మేజర్ న్యూస్ ( పిబ్రవరి 12) : మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యావాలేంటిర్‌కి మూడు నెలల గౌరవ వేతనం రూ. 27 వేలు వైస్ఎంపిపి రాజేష్ పటేల్ బుదవారం అందజేశారు. ఈ సందర్భంగా ఉపాద్యాయులు మాట్లాడుతూ... దాతల సహకారం ఎంతో గొప్పదని అన్నారు.అనంతరం వైస్ఎంపిపి రాజేష్ పటేల్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల కోసం తనవంతు కృషి చేస్తానని అన్నారు. విద్యార్థులు చక్కటి చదువులు చదివి గ్రామానికి మంచి గుర్తింపు తీసుకరావాలని తెలిపారు. విద్యా అభివృద్ధికి ఎంతటిఆర్థిక సహాయానికి ముందుంటానని పేర్కొన్నారు. పేద విద్యార్థులకు విద్యను భోదిస్తున్న విద్యా వాలేంటిర్ తనకు వేతనం అంతజేసిన వైస్ఎంపిపి రాజేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు వెంకట్‌రెడ్డి, పరమేశ్వరి, ప్రియరంజని, ప్రశాంతి, మౌనిక, పిఎసిఎసి డైరేక్టర్ జగదీశ్వర్ గౌడ్, నాయకులు, గోపాల్, రమేష్, రాజుగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు తోటివారికి సేవ చేయడం అలవాటు చేసుకోవాలి

## ప్రముఖ అంతర్జాతీయ ఇంద్రజల ప్రదర్శకులు సామ్ గుంటి

రాజేంద్రనగర్ (మేజర్ న్యూస్ )రాజేంద్రనగర్ ఉప్పరపల్లిలో బుధవారం చైతన్య రూరల్ డెవలప్మెంట్ సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించారు ఉప్పర్ పల్లి హైదర్ గూడ రాజేంద్రనగర్ చింతల్ మెట్ బుద్వేల్ అత్తాపూర్ ప్రాంతాలకు చెందిన ప్రజలు సుమారు 500 మంది ఉచిత హెల్త్ క్యాంప్ లో పాలుగొని ఉచితంగా వైద్య పరీక్షలు చేసుకొని మందులు తీసుకున్నారు అని నిర్వాహకులు తెలిపారు ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ కర్నూల్ జిల్లా కేంద్రంగా తమ సంస్థ విద్య వైద్య రంగాలలో అనేక సేవలను ఉచితముగా అందిస్తుంది అని ప్రెసిడెంట్ శ్యామ్ బాబు తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ అంతర్జాతీయ ఇంద్రజాల ప్రదర్శకులు సామ్ గుంటి హాజరయ్యారు ఈ సందర్భంగా మాట్లాడుతూ... వైద్యం ఎంతో భారమ్ గా మారిన ఈ రోజులలో ఆర్థికంగా వెనుకబడిన సామాన్య ప్రజలను దృష్టిలో పెట్టుకొని ఇటువంటి ఉచిత మెడికల్ క్యాంప్ లు నిర్వహించడం అభినందనీయం అని చైతన్య సొసైటీ సేవలను కొనియాడారు. మరి ముఖ్యంగా జనరల్ చెక్ అప్ తో పాటు కంటి పరీక్షలను నిర్వహించడమే కాకుండా వారికి ఉచితంగా కంటి అద్దాలను అందించడం వారి సేవాకు నిదర్శనం అని చైతన్య సంస్థలాగే సమాజం లో ప్రతి ఒక్కరూ తమ సాటి వ్యక్తికి సహాయం చేయాలనే మంచి ఆలోచనను కలిగి వుండాలి అని



వైద్య శిబిరానికి హాజరైన వారందరికీ ఆయన పిలుపునిచ్చారు. మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడం మన బాధ్యతే అని నేటి కార్పొరేట్ హాస్పిటల్స్ లో ఖరీదైన వైద్యం చేయించుకునే స్థోమత లేని పేద , మధ్య తరగతి ప్రజలందరూ ఇటువంటి సేవలను వినియోగించుకొని తమ ఆరోగ్యాలను మెరుగుపరచుకోవాలని ఆయన అన్నారు. ఈ వైద్య శిబిర ప్రారంభోత్సవంలో క్యాంప్ కన్వీనర్ ల్యూకు శాంసన్ కాంగ్రెస్ డివిజన్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి రాజకీయ నాయకులు పలుగుచెరువు మహేష్ రగడంపల్లి శ్రవణ్ సాయి మాలిక్, రిటైర్డ్ పోలీసు ఆఫీసర్ గోల్కొండ యాదయ్య గోల్కొండ సంతోష్ చిన్న సురేష్ భరత్ పలువురు స్థానిక రాజకీయనాయకులు పాల్గొన్నారు.

# గీత కార్మికుల సహకార సంఘం నూతన కమిటీ

## అధ్యక్షులుగా ఎలిమినేటి సంజీవ గౌడ్



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఫిబ్రవరి 12): కందుకూరు మండలం లేమూరు గీత కార్మికుల సహకార సంఘం లిమిటెడ్ నూతన కమిటీని ఎన్నుకున్నారు.ఈ మేరకు సహకార సంఘం ఎలక్షన్ అధికారి శ్రీనివాసులు అధ్యక్షతన నామినేషన్ ప్రక్రియ నిర్వహించారు.అనంతరం ఎన్నిక ద్వారా సభ్యులు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎలిమినేటీ సంజీవ గౌడ్,ఉపాధ్యక్షులు బి.దశరథ గౌడ్, సెక్రటరీ బి.శ్రీనివాస్ గౌడ్, డైరెక్టర్లుగా జి.కలమ్మ, పి.రాజమణిలను ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు.కార్యక్రమంలో సహకార సంఘం సభ్యులు పలుస చంద్రయ్య గౌడ్, పలస అంజయ్య గౌడ్,ఎలిమినేటి నర్సింహ గౌడ్, పలస నర్సింహ గౌడ్, పండల సత్యనారాయణ గౌడ్, పలస వెంకటేష్ గౌడ్, పి.లక్ష్మయ్య గౌడ్, పి.పాండరి గౌడ్, జి.అంజయ్య గౌడ్,పి.బాబు గౌడ్, రమేష్ గౌడ్, బి.సుధాకర్ గౌడ్,శ్రీనివాస్ గౌడ్, కృష్ణ గౌడ్, శంకరయ్య గౌడ్,అనిల్ గౌడ్, రాములు గౌడ్, శేఖర్ గౌడ్, బిజచంద్రయ్య గౌడ్‌పాల్గొన్నారు.

# మట్టి తరలింపుపై చర్య తీసుకోండి



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 12) : అసైండ్ భూమి నుండి అక్రమంగా మట్టిని తరలిస్తున్నారని, వారిపై చర్యతీసుకోవాలని కోరు తూ బుధ వారం కేశంపేట తహశీల్దార్‌కు రైతు ఫిర్యాదు చేశాడు. కేశంపేట మండల పరిధిలోని సంగెం గ్రామంలో గల సర్వే నెంబరు 220/10/2 లో1-20 గుంటల లావూని భూమి తమకు చెందిందని, ఆ భూమిలోనుండి అక్రమంగా మట్టి తవ్వాతూ ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని రైతు సలీమ తహశీల్దార్ ఆజం ఆలికి ఫిర్యాదు చేసింది. కుటుంబ సభ్యుల మధ్య బాగ పరిష్కారం కాకముందే ఇష్టం వచ్చినట్లు మట్టి తవ్వకాలు జరుపుతున్నారని, మట్టి తరలింపును అడ్డుకుని వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# చదువుతో పాటు విద్యార్థులు క్రీడల్లో అభివృద్ధి చెందాలి


## టియుఎఫ్ఐ డి సి చైర్మన్ చల్లా నరసింహారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 12): చదువుతో పాటు విద్యార్థులు క్రీడల్లో కూడా రాణించాలని టి యు ఎఫ్ ఐ డి సి చైర్మన్ చల్లా నరసింహారెడ్డి కోరారు. మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అల్మాస్ గూడ ఏ వై ఆర్ క్రికెట్ గార్డెన్ మైదానం లో బుధవారం కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి హర్షలత ఆధ్వర్యంలో తెలంగాణ ఇంటర్ స్కూల్ స్పోర్ట్స్ చాంపియన్షిప్ పోటీలను నిర్వహించారు. ఈ క్రీడాలలో క్రీడాకారులకు జెర్సీ ఇచ్చి ప్రోత్సహించడానికి ముఖ్యఅతిథిగా హాజరైన టి యు ఎఫ్ ఐ డి సి చైర్మన్ చల్లా నరసింహారెడ్డి చేతుల మీదగా జెర్సీ క్రీడాకారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తుందని జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో బాల బాలికలు సత్తా చాటాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తలు, మహిళలు, బాల బాలికల క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# కళాశాల నిర్మాణానికి చేయూత

## రు. 1 లక్ష ఆర్ధిక సహాయం



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 12): షాద్‌నగర్ పట్టణంలో దాతల సహకారంతో నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి విరాళాలు వెల్లువెత్తుతున్నాయి. షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తాను చదువుకున్న కళాశాల జీర్ణావ్యస్థలో ఉండటాన్ని చూడలేక పూర్వ విద్యార్థులతో కలిసి నూతన కళాశాల భవన నిర్మాణం చేపట్టే కార్యక్రమాన్ని ప్రారంబించారు. ఈ బృహత్తర కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా కలసి రావాలని పిలుపు నివ్వడంతో దాతలు ముందుకు వస్తున్నారు. ఇందులో బాగంగానే షాద్‌నగర్ పట్టణానికి చెందిన నాగిళ్ల గోపాల్ గుప్త బుదవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను కలసి లక్ష రూపాయల చెక్‌ను అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి కార్యక్రమాలు చేయడానికి ఎవరో రావలసిన అవసం లేదని, సమాజంలో తమ బాధ్యత ను గుర్తు చేసుకుని భవిష్యత్ తరాల కోసం నడుం బిగించే వ్యక్తులకు సహాయ సహకారాలు అందించాలన్నారు. సమాజం కోసం ఏదో చేయాలనే ఆలోచన కొందరికే ఉంటుందని అలాంటి వారిని ప్రోత్సహించడం ద్వారా అందరికీ మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, సీనియర్‌కాంగ్రెస్ నాయకుడు అగ్గనూరి బస్వం, వహీద్ ఖాన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల16న మదర్స దారుల్ ఉలుమ్ అన్వారే ముస్తఫా 11వ వార్షికోత్సవం



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 12 ) ఆమనగల్లు పట్టణంలోని మదర్స దారుల్ ఉలూమ్ అన్వర్ ఏ మస్తఫా ఆధ్వర్యంలో ఈనెల 16న బిఎన్ ఆర్ గార్డెన్ లో పదకొండవ వార్షికోత్సవ జల్సా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మదర్సా అధ్యక్షులు సయ్యద్ ఖలీల్ తెలిపారు. ఇందులో భాగంగా బుధవారం జల్సా కు సంబంధించిన వాల్ పోస్టర్లను స్థానిక మైనార్టీ నాయకులతోకలిసి విడుదల చేశారు. ఈకార్యక్రమంలొ మత గురువులు మైనార్టీ నాయకులు. కరీం. లతిఫ్, మహబూబ్, బాబా, షరీఫ్, జహంగీర్, షఫీయుల్ల, అలీమ్, అబ్బు, హాఫిజ్, అహ్మద్, సయ్యద్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి...

- ప్రభుత్వం కల్పించే పథకాలపై అవగాహన కలిగి ఉండాలి
- అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు
- తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి



పెద్దేముల్ మండల కందనెల్లిలో కుట్టు మిషన్ల పంపిణి కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి.



లబ్ధిదారులకు కుట్టుమిషన్లు పంపిణి చేస్తేన్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి.

పెద్దేముల్, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 12):మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. బుధవారం పెద్దేముల్ మండల కందనెల్లి గ్రామంలో ఎస్‌సీ కార్పోరేషన్( ఎస్‌ఆర్‌డీఎస్) సహకారంతో ఉచిత కుట్టు మిషన్ల పంపిణి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై శిక్షణ పోందిన లబ్ధిదారులకు కుట్టుమిషన్‌లతో పాటు సర్టిఫికెట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం లోనే అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందుతున్నాయన్నా రు. కుట్టు మిషన్లు నేర్చుకున్న ప్రతి ఒక్కరు గ్రామాలల్లో టైలరింగ్‌లు ఏర్పాటు చేసి మహిళ లు ఆర్థికంగా లబ్ధిపోందాలన్నారు.శిక్షణ పోందిన 70 మంది లబ్ధిదారులకు కుట్టుమిషన్లతో పాటు సర్టిఫికెట్‌లను స్థానికి నాయకులు, అధికారులతో కలసి ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందచేశారు. ఈలాంటి పథకాలను మండలంలోని వివిధ గ్రామాలల్లో ఏర్పాటు జరిగేల కృషి చేసాన్తన్నారు. ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంతురెడ్డి పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు.గతంలో రెడ్‌మెంట్ దుస్తులకు డిమాండ్ ఉండేదని, మళ్లీ కుట్టుమిషన్ ద్వార కుట్టె వాటికి డిమాండ్ పురుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో కోటపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గడ్డకింది ఆంజయ్య,టీపీసీసీ ఉపాధ్యక్షుడు, పెద్దేముల్ మాజీ జడ్పీటీసీ సభ్యుడు ధారాసింగ్, తాండూరు కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు లోంక నర్సిములు ,మాజీ వైస్ ఎంపీపీ మధులత,జిల్లా మహిళ అధ్యక్షురాలు శోభరాణి, మాజీ సర్పంచ్‌లు మోహన్‌రెడ్డి, లియాకత్ అలీ,బలరాం, జిల్లా యువ నాయకుడు మైపాల్‌రెడ్డి, తాండూరు వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ జితేందర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు విద్యాసాగర్, మండల కురుమ సంఘం నాయకుడు కోహీర్ రవిశంకర్,బంద్యప్ప, మైపూస్‌తో పాటు అధికారులు తదితరులు పాల్గోన్నారు.

# వైభోగం.... శ్రీవారి కళ్యాణోత్సవం..

- ఘనంగా రథోత్సవం
- భారీగా తరలివచ్చిన భక్తులు

తాండూరు రూరల్,మేజర్‌న్యూస్( ఫిబ్రవరి 12): తాండూరు మండలం అంతారం అనుబంధ గ్రామం దస్తగిరిపేట్(చంద్రగిరిపట్నం)లో వెలసిన శ్రీ శ్రీదేవి,భూదేవి శ్రీ వేంకటేశ్వర స్వామి వార్ల కళ్యాణోత్సవం, రథోత్సవ వేడుకలు బుధవారం వైభవంగ జరిగాయి. దేవాలయ వార్షికోత్సవం సందర్భంగా బుధవారంస్వామి వార్ల కళ్యాణోత్సవం, రథోత్సవ ఉత్సవాలకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఉదయం నుంచి ప్రారంభమైన దేవాలయ వార్షికోత్సవాలను పురస్కరించుకుని ఆలయ ధర్మకర్తలు, అర్చకులు వెంకటచార్ శుక్రవార్, రాఘవాచార్ శుక్రవార్, పురందరాచార్ శుక్రవార్, సుదీర్ ఆ పంతులు ఆధ్వర్యంలో స్వామి వార్ల కళ్యాణోత్సం జరిపించారు. వధూవరుల తరుపున రాఘవేంద్రచార్ శుక్రవార్, నిర్మలా దంపతులతో పాటు గంగిశెట్టి అనురాధ, శ్రీనివాస్ దంపతులు కూర్చుని కళ్యాణోత్సవాన్ని కమణీయ ంగా కొనసాగించారు. వేద మంత్రోచ్చరణ మధ్య స్వామి వారు మాంగల్య ధారణ చేయడం రమణీయతను తలపించింది. అనంతరం స్వామి వార్లను పల్లకిలో ఊరేగిస్తూ రథోత్సవ వేడుకలను నిర్వహించారు. రథాత్సవంలో స్వామి వారి పల్లకిని 300 మీటర్ల వరకు లాగారు. తిరిగి వెళ్లే కార్యక్రమంలో మహిళలే రథోత్సవంను ముందుకు లాగారు. రథోత్సవ ఊరెగింపులో పాల్గొంటే కోరిన కోర్కెలు తీరుతాయని భక్తుల విశ్వాసంతో పెద్ద ఎత్తున హాజరై ఘనంగా ఉత్సవాలను నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా ఆలయంలో, రథోత్సవం ముందు కోలాట భజన కీర్తనలు, చిన్నారుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. భగవాన్ దాస్, విజయలక్ష్మీల ఆధ్వర్యంలో భజన కీర్తనలు రంజిపజేశాయి. సాయంత్రం శేషవాహనము, పల్లకి సేవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కోట్రిక విజయలక్ష్మి వెంకటయ్య, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు. రమేష్ కుమార్, మాజీ సర్పంచ్ రాములు, మాజీ ఎంపీటీసీ శాంతు, సామాజిక సేవ కార్యకర్తలు గుముడాల సుధాకర్, గిట్టిల



సుబ్బారావు, భగవాన్ దాస్, గ్రామ పెద్దలు పుల్లా వెంకట్ రెడ్డి, పుల్లా ప్రభాకర్ రెడ్డి, పూసల రమేష్, బీజే శ్రీనివాస్, కుమ్మరి నర్సింలు, బోయిని అంబ్రేష్, శంకర్, సాయి బాబా,భక్తులు, హరేకృష్ణ భక్తులు, యువకులు భక్తులు భారీ ఎత్తున పాల్గొన్నారు.





# రూ.6లక్షల సీసీ రోడ్డు పనులను ప్రారంభం చేసిన మాజీ జడ్పీటీసీ సభ్యుడు ధారాసింగ్

పెద్దేముల్ , మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 12):పెద్దేముల్ మండల గాజీపూర్ గ్రామంలో యన్ఆర్ఈజీఎస్ నిధులతో మంజూరైన సీసీ రోడ్డు పనులను బుదవారం మండల మాజీ జడ్పీటీసీ సభ్యుడు ధారాసింగ్ ప్రారంభం చేశారు. గ్రామాలల్లో చేపడుతున్న పనులు నాణ్యతగా ఉండాలని సూచించారు. గ్రామంలో అవసరం ఉన్న ప్రాంతాలకు మెదటి ప్రాదాన్యత ఇవ్వాలని తెలియచేశారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి గ్రామానికి సీసీ రోడ్లు మంజురు చేసిందని తెలియచేశారు. గాజీపూర్ గ్రామంలో కోటం గుండప్ప ఇంటి నుండి సాకలి లాలప్ప ఇంటి వరకు సీసీ రోడ్డు వేయడం జరుగుతుందని మండల మాజీ కో–ఆక్షన్ సభ్యుడు నషీర్ అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి, ప్రకాష్‌రెడ్డి,నర్సిములు, బి, బిచ్చప్ప, వెంకటయ్యతో పాటు తదితరులు పాల్గోన్నారు.



# అనంతగిరి అడవిలో చిరుత పులి

- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- డీఎఫ్ఓ జ్ఞానేశ్వర్



వికారాబాద్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 12): అనంతగిరి అడవుల్లో చిరుతపులి సంచరించిన విషయం వాస్తవమేనని, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు వాహన దారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా అటవీశాఖ అధికారి జ్ఞానేశ్వర్ పేర్కొన్నారు. అడవిలోకి ఎట్టి పరిస్థితు ల్లోనూ వెళ్లకూడదని తెలిపారు. మంగ ళవారం రాత్రి అనంతగిరిలోని ఘాట్ రోడ్డులో నూతనంగా వేసిన సీసీ రోడ్డు పై చిరితు వాహనదారులకు కనిపించిం దని తెలిపారు. చిరుత ఒకే దగ్గర ఉండదని వేరు వేరు ప్రాంతాలకు సంచరి స్తూ ఉంటుందని తెలిపారు. ముందు జాగ్రత్తగా అడవిలోకి ఎవ్వరు కూడా ఒంటరిగా వెళ్లకూడదని తెలిపారు. చిన్న పిల్లలను అడవిలోకి తీసుకెళ్లకూడ దన్నారు. ఎవరికైనా స్థానికులకు చిరుత కనిపిస్తే అటవీశాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అనంతగిరికి వెళ్లె వాహానదారులకు అప్రమత్తంగా ఉండేందుకు హెచ్చరిక బోర్డులు కూడా అమర్చడం జరిగింద న్నారు. గతంలో కూడా వికారాబాద్ అనంతగిరి మరియు పరిగి కులక్చర్ల యలాల్ మండలాలలో కూడా చిరుత పులి సంచరించిన విషయం తెలిసిందే.

# శ్రీని అగ్రి ల్యాబ్స్‌లో ఉద్యోగవకాశాలు...

- నిరుద్యోగులు జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా ఉపాధి కల్పనా అధికారి షేక్ అబ్దుస్ సుభాన్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 12):శ్రీని అగ్రి ల్యాబ్స్ నందు ఉద్యోగాల కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పనా అధికారి షేక్ అబ్దుస్ సుభాన్ బుధవారం ఒక ప్రకటన తెలిపారు. జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయము, ఐటిఐ క్యాంపస్ వికారాబాదు నందు ఫిబ్రవరి 15 శనివారం ఉదయము 10:30 గంటలకు జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. శ్రీని అగ్రి ల్యాబ్స్‌లో సుమారు 50 అగ్రికాల్చర్ ఫిల్డ్ స్టాఫ్ పోస్టులు ఉన్నాయని వీటికి అబ్బాయిలు, అమ్మాయిలు అందరూ అర్హులని ఆయన తెలిపారు. ఇట్టి ఉద్యోగానికి పదవ తరగతి ఇంటర్మీడియెట్, డిగ్రీ , డిప్లమా ఇన్ అగ్రికాల్చార్, డిప్లమా ఇన్ హార్టీ కాల్చార్ విద్యా అర్హత కలిగి ఉండాలని ఆయన అన్నారు. ఇట్టి ఉద్యోగాలు వికారాబాద్ జిల్లాలో ఉన్నాయని ఈ జాబ్ మేళ ద్వారా ఎంపిక అయినా వారికీ నేరుగా ఉద్యోగం కల్పించబడును అని ఆయన అన్నారు. ఇట్టి అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఇతర వివరములకు జాబ్ మేళా నిర్వాహకుడు మియా సాబ్ 9676047444 ద్వారా సంప్రదించవచ్చునని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

# సిబ్బంది పూర్తిగా సిద్ధంగా ఉండాలి

- డీఎంహెచ్ఓ డా.సి. ఉమా గౌరి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 12): మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. సి. ఉమా గౌరి మల్లాపూర్ యూపీహెచ్‌సీ పరిధిలోని మర్రిగూడ బస్తీ దవాఖానను బుధవారం సందర్శించారు.ఈ సందర్భంగా హాజరు రిజిస్టర్, అవుట్‌పేషెంట్ రిజిస్టర్‌ను పరిశీలించి, బస్తీ దవాఖాన సేవలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఉన్నతాధికారుల ఆకస్మిక తనిఖీలకు వచ్చినప్పుడు, సిబ్బంది ఎప్పుడూ సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. మెరుగైన వైద్య సేవలపై దృష్టి: డీఎంహెచ్ఓ డా. సి. ఉమా గౌరి ప్రభుత్వ ఆసుపత్రుల్లో సేవలను మెరుగుపరచేందుకు తీసుకుంటున్న చర్యలు అభినందనీయం. నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు సిబ్బంది సమర్థంగా పనిచేయాలి. సిబ్బంది సమాయత్తంగా ఉండాలి: తనిఖీలు, అధికారుల సందర్శనలు అనూహ్యంగా జరుగుతుండటంతో, వైద్య సిబ్బంది ఎప్పుడూ సిద్ధంగా ఉండాల్సిన అవసరం ఉంది. ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించడంలో నిర్లక్ష్యం చోటుచేసుకోకూడదు అని ఆమె హెచ్చరించారు.

# షాబాద్‌లో నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలు

## షాబాద్ మాజీ జడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి



షాబాద్ మేజర్ మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 12 ) :షాబాద్ మండల కేంద్రంలో ఈ నెల 24వ తేదీ నుండి షాబాద్ లో నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు షాబాద్ మాజీ జడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి అన్నారు. బుధవారం షాబాద్ మండల కేంద్రంలోని పిఆర్ఆర్ స్టేడియంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రతి ఏడాది తమ తండ్రి దివంగత నేత పట్నం రాజేందర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా జిల్లా స్థాయి క్రీడా పోటీలు నిర్వహించి క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది స్థానిక క్రీడాకారులకు ఎక్కువ అవకాశం కల్పించేందుకుగాను నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చేవెళ్ల నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు సంబంధించి ఒక్కో మండలం నుంచి నాలుగు టీమ్ ల చొప్పున ఎంపిక చేస్తున్నట్లు, షాబాద్ మండలానికి కొద్దిగా ఎక్కువ అవకాశం ఇవ్వనున్నట్లు చెప్పారు. క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులు తప్పనిసరిగా తమ ఆధార్ కార్డు తీసుకొని రావాలని తెలిపారు.

ఏ మండలానికి సంబంధించిన క్రీడాకారుడు ఆ మండలానికి సంబంధించిన టీమ్ లోనే క్రీడలు ఆడేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఆధార్ కార్డు తో పాటు డ్రెస్ కోడ్ తప్పనిసరిగా ఉండాలని సూచించారు. క్రికెట్ లో మొదటి బహుమతి రూ.2 లక్షలు, రెండవ బహుమతి రూ. 1లక్ష, వాలీబాల్ పోటీల్లో మొదటి బహుమతి రూ.30 వేలు, రెండవ బహుమతి రూ.15 వేలు ఇవ్వనున్నట్లు చెప్పారు.24వ తేదీన క్రీడా పోటీలు ప్రారంభం కానున్నట్లు చెప్పారు. ఈనెల 21 తేదీలోపు క్రీడాకారులు తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. పేర్లు నమోదు చేసుకునేందుకు గాను 9849711579/ 99490 86569 నెంబర్లకు సంప్రదించాలని సూచించారు. ఎలాంటి ఎంట్రీ ఫీజు లేదని, క్రీడాకారులకు ఉచిత భోజన సదుపాయం కూడా కల్పించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నక్క శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ముక్రంఖాన్, ఇమ్రాన్, మయూర్, రమేష్ పాల్గొన్నారు.

## కొందుర్గులో శివ స్వాముల మహాపడిపూజ



కొందుర్గు, మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 12) : కొందుర్గు మండల కేంద్రం గండేటి వేణు గోపాల్ స్వగృహంలో శివస్వాముల మహాపడిపూజ ఘనంగా నిర్వహించారు. బుదవారం గురుస్వామి కమ్మరి భూపాలాచారి ఆద్వర్యంలో అంగరంగ వైభవంగా మారుమ్రోగిన శివస్వాముల ప్రత్యేకపూజల అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా కమ్మరి భూపాలచారి మాట్లాడుతూ... శివ సంచాక్షరి మంత్రములో ఆ పరమేశ్వరుడు దాగి ఉన్నాడని సాధన ద్వారా దర్శనబాగ్యం కల్గుతుందన్నారు. వివిద గ్రామాల శివస్వాములు దైవభక్తి కలగి ఉండాలని అప్పుడే మానసిక ప్రశాంతత అలవడుతుందని అన్నారు. శివ స్వాములు భక్తిశ్రద్దలతో శివున్ని పఠించి పవిత్రంగా ఆరాదించాలని శివభక్తులకు సూచించారు. పూజ కార్యక్రమంలో వైస్ఎంపిపి రాజేష్ పటేల్, ఈసరి సత్యనారాయణ, కొండి యాదయ్య,నర్సింహులు, రామకృష్ణ,శివలింగం, హరిష్, బుగ్గయ్య, వెంకట్‌రాంరెడ్డి, యాదగిరి, ఆంజనేయులుగ్రామస్తులు పాల్గోన్నారు.

## బ్రాహ్మణపల్లి డ్రై రిసోర్స్ కేంద్రంలో కమీషనర్లకు అవగాహన కార్యక్రమం





తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( ఫిబ్రవరి 12) : తడి, పొడి చెత్త తో ఎరువుల తయారీ విధానంపై మున్సిపాలిటీల కమీషనర్లకు అవగాహన కల్పించడం జరిగిందని సిడిఓ హేమలత, తుర్కయంజాల్ మున్సిపల్ కమీషనర్ అమరేందర్ రెడ్డి లు పేర్కొన్నారు.బుధవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి డ్రై రిసోర్స్ కేంద్రంలో 8 మున్సిపాలిటీలకు సంబందించిన కమీషనర్లకు సిడిఎంఏ, సి డి ఓ అధికారుల పర్యవేక్షణలో ఒకరోజు శిక్షణా తరగతులు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధునిక పద్ధతులలో ఘన వ్యర్థాల నిర్వహణ, కంపోస్టింగ్ నిర్వహణపై అధికారులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్, తాండూర్, పరిగి, సదాశివపేట్, నారాయణ కేడ్, ఆందోల్ %-% జోగిపేట్, కోడంగల్, జహీరాబాద్ మున్సిపల్ కమీషనర్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈనెల14 నుంచి 16 వరకు శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి తృతీయ వార్షికోత్సవం



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 12 ) ఆమనగల్ పట్టణంలోని శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి తృతీయ వార్షికోత్సవంతో పాటు స్వామి వారి కళ్యాణమహోత్సవం ఈ నెల 14. నుండి 16 ఆదివారం వరకు అత్యంత వైభవోపేతంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేసినట్లు ఆలయ నిర్మాణదాత రేగాటి శ్రీనివాస్ తెలిపారు.ఆమనగల్ పట్టణంలో బుధవారం శివాలయం, అయ్యప్పకొండ నందు తృతీయ వార్షికోత్సవము శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి వారి కళ్యాణమహోత్సవ ఆహ్వాన పత్రికను ఆలయ నిర్మాణదాత రేగట్టి శ్రీనివాస్ గురుస్వామి ఆధ్వర్యంలో ఆహ్వాన పత్రిక కరపత్రాలను శివదీక్ష శివస్వాములు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో శివదీక్ష గురుస్వాములు సాయిలు శ్రీను, గోపాల్, వెంకట్, గోవర్ధన్, గణేష్, అమర్, దేవరాజ్, దుర్గప్రసాద్, రాజు, వెంకటేష్, శివ, మల్లేష్, నరేష్, శ్రీహరి, శివదీక్ష శివస్వాములు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

### –హెచ్ఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి రాజు



చేవెళ్ల, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 12)ః విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సమైక్య హ్యూమన్ రైట్స్ మండల ప్రధాన కార్యదర్శి దిమిటి రాజు అన్నారు. మండల పరిధిలోని కౌకుంట్ల పాఠశాలలో హ్యూమన్ రైట్స్ నూతన క్యాలెండర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... విద్యార్థులు డ్రగ్స్, మద్యపానానికి బానిసలు కావద్దన్నారు. లైంగిక వేధింపులకు గురిచేస్తే తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, హ్యూమన్ రైట్స్‌కు తెలుపాలని సూచించారు. బాల్య వివాహాలు చేస్తే హ్యూమన్ రైట్స్ సమాచారం ఇవ్వాలన్నారు. చదువుకోవడానికి ఆర్థిక ఇబ్బందులతో ఉన్న విద్యార్థులు ఎవరైన ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మయ్య, హ్యూమన్ రైట్స్ సభ్యులు బిక్షపతి, అనిల్, ఉపాధ్యాయులు వెంకటేశం, జాన్సన్, జనార్దన్, రాములు, మధుసూదన్, మధుకర్, చిన్నిక్రిష్ణ, సుజాత, లలిత ఉన్నారు.

## స్నేహితురాలుకి చేయూతనిచ్చిన మిత్రులు



కందుకూరు, మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 12): ప్రమాదవశాత్తు గాయపడి విశ్రాంతి పొందుతున్న స్నేహితురాలుకి తోటి మిత్రులు ఆర్థిక చేయూత నిచ్చారు. మండలంలోని నేదునూరు ఉన్నత పాఠశాలలో 2009- 10 సంవత్సరం పదవతరగతి వరకు చదుకున్న మిత్రురాలు రాధిక గతకొన్ని రోజుల క్రితం ఇంటిపై నుండి జారిపడి గాయపడింది. మెరుగైనా చికిత్స పొంది ఇంటివద్ద విశ్రాంతి పొందుతున్న విషయం తెలుసుకున్న తమతో పాటు బాల్యంలో చదువుకున్న నేదునూరు, బాచుపల్లి,మాన్యగూడ గ్రామాలకు చెందిన బాల్యమిత్రులు కలిసి 50 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించి మానవత్వం చాటుకుని, స్నేహానికి ఉన్న గొప్పతనాన్ని నిలిపారు. సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ధైర్యం చెప్పారు. ఆపదలో ఉన్న ఏమిత్రునికైనా అండగా ఉంటామని ఈ సందర్భంగా వారు తెలిపారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## బీజేఎంసీలో సమస్యలను పరిష్కరించాలని కమిషనర్‌ను కోరిన బీఆర్ఎస్ నాయకులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 12) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో నెలకొన్న సమ స్యలను పరిష్కరించాలని కార్పోరేషన్ కమిషనర్ శరత్ చంద్రను బీఆర్ ఎస్ పార్టీ కార్పోరేషన్ అధ్యక్షులు రావులకోళ్ల నాగరాజ్ కోరారు. ఈ మేరకు బుధవారం కార్పోరేషన్ కమిషనర్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. స్థానికంగా దోమల బెడద తీవ్రమైందని పరిష్కరించాలన్నారు. ఫాగింగ్ చేయకపోవడంతో విషజ్వరాలు వ్యాప్తి చెందాయన్నారు. దీంతో పాటు కుక్కల బెడద తీవ్రమైందన్నారు. భౌతిక దాడులకు కుక్కలు తెగబడుతున్నాయని, దీంతో ప్రజలు రోడ్డుపైకి రావాలంటేనే భయపడుతున్నారన్నారు. దీంతో పాటు ప్రధాన కూడళ్లల్లో హై మాస్ట్ లైట్లు పని చేయడం లేదన్నారు. ఇన్ని సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో అధికారులు చొరవతో సమస్యల పరిష్కారానికి దృష్టి కేంద్రీకరించాలన్నారు. మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన వారిలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి వీ.రాముడు యాదవ్, బీసీ సంఘం నాయకులు చందు గౌడ్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రవికుమార్, చందర్రావు, శాంతి నాయక్, మల్లీశ్వరి, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## నార్సింగి మున్సిపల్ మాజీ చైర్మెన్, వైస్ చైర్మెన్లు, కౌన్సిలర్లను సన్మానించిన కోకాపేట్ ప్రభుత్వ పాఠశాల సిబ్బంది



గండిపేట్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 12) : నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని కోకాపేట్ ప్రభుత్వ పాఠశాలలో పదవీ కాలం ముగించుకున్న మున్సిపల్ చైర్మెన్, వైస్ చైర్మెన్, కౌన్సిలర్లను కోకాపేట్ ప్రభుత్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు అలివేలు, బల్వంత్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, టీచర్స్ బృందం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది మాట్లాడుతూ.. మున్సిపల్ చైర్మెన్, వైస్ చైర్మెన్లుగా మైలారం నాగపూర్ణ శ్రీనివాస్, గోపాల విజయబాబులు అనేక సేవలు అందించడం జరిగిందని గుర్తు చేశారు. అనంతరం మున్సిపల్ మాజీ చైర్మెన్, వైస్‌చైర్మెన్లు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి చొరవ చూపడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలకు కనీస మౌలిక సదుపాయాలను కల్పించామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు గంగిరి శివారెడ్డి, అరికె దుర్గేష్ యాదవ్, నాగేష్, ఎస్‌వీఎస్ యూత్ సభ్యులు మల్లారెడ్డి, శాంతిరెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు కే.శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు పి.భూపాల్‌రెడ్డి, వీ.రాములు, అంబదాస్, అర్చన, అఖిలాండేశ్వరి,లలిత,మంజుల, గాయత్రి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గోదాంను రైతులు సద్వినియోగం చేసుకోవాలి...

● తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి



తాండూరు మండల అల్లాపూర్ గ్రామ శివారులో ఎల్మకన్నె ప్రాథమిక సహకార సంఘం గోదాంను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి.



శిలాఫలకం వద్ద పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి.

తాండూరు రూరల్,మేజర్‌న్యూస్( ఫిబ్రవరి 12): మండల పరిధిలోని అల్లాపూర్ గ్రామ శివారులోని ఎల్మకన్నె సహకార సంఘం గోదాంను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం గోదాంను డీసీసీ ఉపాధ్యక్షుడు, ఎల్మకన్నె పీఏసీఎస్ చైర్మన్ ఎస్.రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో గోదాంను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులు పండించిన ధాన్యాన్ని గిట్టుబాటు ధర లేనిపక్షంలో గోదాంలో నిల్వ చేసుకునే అవకాశం ఉందన్నారు.అందుకోసమే కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి నాబార్డు ద్వారా 2వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల ధాన్యాన్ని నిల్వ చేసుకునేందుకు ఎల్మకన్నె సహకార సంఘానికి రూ.1 కోటి 18లక్షలను అప్పట్లో తాను డీసీసీబీ అధ్యక్షులుగా ఉన్న సమయంలో మసుకునేందుకు ఎల్మకన్నె సహకార సంఘానికి రూ.1కోటి 18లక్షలను అప్పట్లో తాను డీసీసీబీ అధ్యక్షులుగా ఉన్న సమయంలో మజూరు చేయడం జరిగిందని తెలిపారు. అట్టి నిధులతో మండల పరిధిలోని అల్లాపూర్ గ్రామ శివారులో సర్వేనెంబర్ -30 వద్ద రెవెన్యూ శాఖ గోదాం నిర్మాణానికి 1ఎకరా 30 గుంటల భూమిని కేటాయించి గోదాంను నిర్మించడం జరిగిందని చెప్పారు. అట్టి భూమిలో 2వేల మెట్రిక్ టన్నుల ధాన్యంను రైతులు ధర లేని పరిస్థితుల్లో నిల్వ ఉంచుకునేందుకు రూ.1కోటి 18లక్షలు కేటాయించి గోదాం నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. రైతులు వరి ధాన్యంతోపాటు కందులు, శనగలు, జొన్నలు నిల్వ చేసుకునే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి ధారాసింగ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్లు సురేందర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, సురేందర్ రెడ్డి, రాఘువేందర్, సహకార సంఘం సీఈవో శ్రీనివాస్, అడిషనల్ సీఈవో చంద్రారెడ్డి, గంగాధర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉత్తంచంద్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగప్ప, మాజీ ఎంపీపీ శరణుబసప్ప, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వడ్డె శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు రాందాస్, రాజ్ కుమార్, జెర్నె నాగప్ప, హరీశ్వర్ రెడ్డి, ఉదయ భాస్కర్ రెడ్డి, జర్నప్ప, బోయిని నర్సింహులు, మోహన్ గౌడ్, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ జిల్లాలో బ్యాంకర్ల సమీక్షా సమావేశం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 12): మేడ్చల్ జిల్లా పరిధిలోని మేడ్చల్ మండలం, మేడ్చల్ మునిసిపాలిటీ, కొంపల్లి మరియు గుండ్లపోచంపల్లి మునిసిపాలిటీలకు సంబంధించిన డిసెంబర్ 2024 త్రైమాసిక సమీక్షా సమావేశం బుధవారం నిర్వహించబడింది. ఈ సమావేశంలో బ్యాంకింగ్ రంగ ప్రతినిధులు, షెడ్యూల్డ్ తెగల సంక్షేమ సంస్థ అధికారులు, గ్రామీణ పేదరిక నిర్మూలన సమాఖ్య సభ్యులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సూపరింటెండెంట్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ శివ ప్రసాద్ మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాల విజయవంతమైన అమలులో బ్యాంకుల భాగస్వామ్యం కీలకమని తెలిపారు. గ్రామీణాభివృద్ధి, మహిళా సాధికారత, రైతులకు రుణ సహాయ కార్యక్రమాల్లో బ్యాంకులు మరింత చురుకుగా వ్యవహరించాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు. ప్రజలకు బ్యాంకింగ్ సేవలు మరింత చేరువ కావాలనీ, లబ్ధిదారులకు రుణపథకాలను సులభతరం చేయాలని సూచించారు. అదనంగా, స్వయం సహాయ సంఘాలకు మెరుగైన బ్యాంకింగ్ సేవలు అందించేందుకు, గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ వ్యవస్థను మరింత విస్తరించేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాల అమలును వేగవంతం చేయడానికి బ్యాంకులు, ప్రభుత్వ శాఖలు సమిష్టిగా పనిచేయాల్సిన అవసరాన్ని హైలైట్ చేశారు. లబ్ధిదారులకు తగిన రుణ సదుపాయాలు అందించేందుకు బ్యాంకింగ్ వ్యవస్థ మరింత చురుకుగా పనిచేస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

# ఘనంగా శివస్వాముల పడి పూజ

**పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి**



పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

బొంరాస్‌పేట్, ఫిబ్రవరి 12 (మేజర్‌న్యూస్):
బొంరాస్‌పేట్ మండలంలోని జానక ంపల్లి గ్రామంలో బుధవారం శివస్వాములు పడి పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. శివస్వాములు స్వామివారికి అభిషేకం తదితర పూజ కార్యక్రమాలతో శివనామస్మరణతో మారుమోగించారు. అదే విధంగా దుద్యాల మండలం అల్లిఖాన్‌పల్లి గ్రామంలో మర్రికుంట శివాలయంలో అభిషేకం, హో మం, పూజా కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే పాల్గొన్నారు. పూజల అనంతరం శివ స్వాములు మాజీ ఎమ్మెల్యేకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, మధుసూదన్‌యాదవ్, మహేందర్‌రెడ్డి, భీములు, నరేశ్‌గౌడ్, బసప్ప, బసిరెడ్డి, క్రిష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ జిల్లా గ్రంథాలయ సంస్థ 2025-26 బడ్జెట్ ఆమోదం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 12): మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా గ్రంథాలయ సంస్థ 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.20.88 కోట్ల వార్షిక బడ్జెట్‌ను ఆమోదించి రాష్ట్ర గ్రంథాలయ పరిషత్‌కు పంపింది. చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన బుధవారం జరిగిన సమావేశంలో 14 కొత్త శాఖా గ్రంథాలయాల మంజూరు, గ్రంథాలయ పన్నుగా రూ.4 కోట్లు వసూలు, ప్రస్తుత శాఖా గ్రంథాలయాల అభివృద్ధికి రూ.15 కోట్లు కేటాయింపు, ప్రతి మున్సిపాలిటీలో 5 పఠన మందిరాల ఏర్పాటుకు రూ.1 కోటి కేటాయింపునకు ఆమోదం లభించింది. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, "గ్రంథాలయాల అభివృద్ధి ద్వారా ప్రజల్లో చదువుపై ఆసక్తి పెరిగి, మౌలిక వసతుల మెరుగుదలతో పాఠకులకు మంచి వాతావరణం లభిస్తుందని" పేర్కొన్నారు. మొత్తం బడ్జెట్‌లో రూ.15.88 లక్షలు మిగులుగా ఉండగా, ఈ సమావేశంలో సభ్యులు, కార్యదర్శి పి. సురేష్ బాబు పాల్గొన్నారు.

# ఉద్యానవణ పంటలు సాగు చేయండి

● ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి



తాండూరు రూరల్,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 12):
రైతులు సంప్రదాయ పంటలతో పాటు ఉద్యానవణ పంటలు సాగు చేయాలని ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి అన్నారు.బుధవారం తాండూరు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉద్యానవణ, పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో నియోజకవర్గం లోని రైతులకు సబ్సీడీ ద్వారా స్పింకర్ల యూనిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతు లకు సబ్సీడీకి ఎగనామం పెట్టిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక పథకాలు ప్రవేశపెట్టారన్నారు. తాండూరు నియోజవకర్గంలో 137 మంది రైతులకు 137 స్పింకర్లు యూనిట్లా పంపిణీ చేశామన్నారు.అనంతరం జిల్లా ఉద్యానణ, పట్టుపరిశ్రమ శాఖ అధికారి సత్తార్ మాట్లాడుతూ.... రైతులకు 75 శాతం సబ్సీడీతో రుంగా ఇరిగేషన్ లిమిటెడ్ కంపేని ఆధ్వర్యంలో 25 పంపులు,5 నాజీలు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో హర్టికల్చరల్ అధికారులు కమల, వైజయంతి, సురేంద్రనాథ్. అక్షిత, పట్టు పరిశ్రమ శాఖ అధికారి విజయకుమార్‌లు పాల్గొన్నారు.



# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

● ప్రిన్సిపల్ డాక్టర్ ఇశ్రత్



విద్యార్థిని సన్మానిస్తున్న కళాశాల ఉపాధ్యాయ బృందం

శామీర్ పేట, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 12):
విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల జగదిరిగుట్ట (శామీర్ పేట) ప్రిన్సిపల్ డాక్టర్ ఇశ్రత్ అన్నారు. ఇటీవల జరిగిన సీనియర్ రాష్ట్రస్థాయి బాక్సింగ్ ఛాంపియన్షిప్‌లో బంగారు పతకం,బెస్ట్ బాక్సర్ అవార్డును కైవసం చేసుకున్న ఎస్ వర్షితను కళాశాల ఉపాధ్యాయ బృందము బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పిడి హైమావతి మాట్లాడుతూ..... మిగతా విద్యార్థులు కూడా ఆటల్లో రాణించాలని అన్నారు. తమ తోటి స్నేహితురాలు గోల్డ్ మెడల్ సాధించడం పట్ల కళాశాల విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఏ చేతన, అకాడమిక్ వైస్ ప్రిన్సిపల్ వి.స్రవంతి, హౌస్ మాస్టర్ అనుపమ, కల్చరల్ కోఆర్డినేటర్ జి ధనవేణి, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# రాముడి పేరుతో దౌర్జన్యాలు చేస్తే సహించేది లేదు

**● నిజమైన రామ భక్తుల మీద కల్తీ రామ భక్తుల దాడి వారి పైన చర్యలు తీసుకోవాలి ● సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనం నేని సాంబశివరావు డిమాండ్**

మొయినాబాద్ మేజర్ న్యూస్(ఫిబ్రవరి 12:) చిల్కూర్ బాలాజీ ప్రధాన అర్చకుడు రంగరాజన్ పైన కొంతమంది రాముడి పేరుతో రామభక్తులు అని చెప్పి దౌర్జన్యాలకు పాల్పడి దుర్భాషలాడుతూ తిట్టడం బాధాకరమని అలాంటి దొంగ రామభక్తుల పైన చర్యలు తీసుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశాడు. బుధవారం మండల పరిధిలోని చిలుకూరు బాలాజీ టెంపుల్ అర్చకుడు నివాసం లో పూజారి పై జరిగిన దాడిని జరిగిన విషయాన్ని వారు అడిగి తెలుసుకుని పరామర్శించారు ఈ సందర్భంగా కూనం నేనీ సాంబశివరావు మాట్లాడుతూ భారతదేశం సకల మతాలకు నిలయమైన దేశం అని ఆయన గుర్తు చేశారు ఇలాంటి దేశంలో రాముడి పేరుతో రాజకీయాలు రాముడు పేరుతో దౌర్జన్యాలు కొనసాగుతున్నాయని ఇది ముమ్మాటికీ ఫెడరల్ స్పూర్తికి విరుద్ధమని ఆయన విమర్శించారు.

రాముడు అనే వాడు అందరివాడని కేవలం హిందూ మత వాదులు కొందరికే పరిమితం చేసి రాముడి పేరుతో ప్రజలను విడగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆయన విమర్శించారు నిజమైన రామ భక్తులు ఎవరు కూడా ఇతరుల మీద దాడి చేయరని రామరాజ్యం స్థాపన అంటే దౌర్జన్యాలు కాదు అని ఆయన హితవు పలికారు రామరాజ్యంలో కష్టాలు కన్నీళ్లు మహిళలపై హింస అత్యాచారాలు ఉండవని ఈ దేశంలో అన్ని జరుగుతున్నాయని దీనిని ఎలా



రామరాజ్యం అంటామని ఆయన అన్నారు నిజమైన రామ భక్తులు దేశభక్తులు కమ్యూనిస్టులేనని ఆయన అన్నారు దాడికి పాల్పడిన వ్యక్తులపైన కఠినమైన చర్యలు తీసుకొని శిక్షించాలని మరోసారి దేశంలో రాష్ట్రంలో ఎక్కడ కూడా ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పాలపాకుల జంగయ్య సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్ర చారి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు అనుగుంటి పర్వతాలు కే రామస్వామి జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం ప్రభు లింగం మొయినాబాద్ మండల కార్యదర్శి శ్రీనివాస్ చేవెళ్ల మండల కార్యదర్శి సత్తిరెడ్డి శంకర్పల్లి మండల కార్యదర్శి పి సుధీర్ ఎఐటియుసి జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ కన్య గారి నరసింహారెడ్డి సుధాకర్ గౌడ్ బి కే ఎన్ యు జిల్లా అధ్యక్షుడు జయ అంజయ్య వెంకటయ్య నాయకులు రఘురాం నారాయణ మధు తదితర నాయకులు పాల్గొన్నారు

# మార్కెఫెడ్‌లో కొన్న కందులు గోదాంలో..... బిల్లులు రాక రైతులు ఇక్కట్లు....

**● సంచులు కుట్టలేక గోదాంలో ఉన్న కందులు**
**● బిల్లుల కోసం రైతుల ఎదురుచూపులు**

మర్పల్లి, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 12)ః ట్రేడర్లు కుమ్మక్కై ఇష్టమున్న రేట్లకు అడ్డదారినకొనుగోలు చేయడం రైతలు నష్టం వాటిల్లుతుందనీ మార్కెఫెడ్‌లో 5550 మద్దతూధర పలుకుతుందనీ రైతులు అమ్మబోతేపేర్లు నమోదు అంటూ కొంతఇబ్బంది,అన్నిఉండి అమ్మితే గత వారం రోజులైనా సంచులు కట్టే మిషన్ పాడైందనీ కొన్న కందులుగోదాంలోనే ఉన్నాయనీ ఇప్పటికి రైతులకు డబ్బులు రాలేదనీ కొందరు రైతులు వాపోతున్నారు.మర్పల్లి మండల కేంద్రంలో గత 15 రోజుల క్రితం మార్కెఫెడ్ ఆధ్వర్యంలో కందుల కొనుగోలు కేంధాన్ని ఏర్పాటు చేశారు.ఎకరానికి రెండు క్వింటల్ చొప్పున పేర్లు నమోదు చేసుకున్నవారి కందులు మాత్రమే తీసుకుంటామనీ నిబంధనలు పెట్టడంతో రైతుల కొందరు పేర్లున్న వారి పేరున కందులను అమ్మన గత వారం రోజులైనా సంచులు కుట్టేమిషన్ పనిచేయడం లేదనీ సంచులు కుట్టలేక కొన్న కందులు గోదాములోనే ఉండడంతో అమ్మిన ఖాలీ పట్టీలను చేత పట్టుకుని ఎప్పుడు బిల్లులు వస్తాయా అని ఎదురు చూస్తూన్నారు.వ్యవసాయ అధికారులు ఆయారాం గాయా రాం లా పనులు చేస్తూన్నారే తప్పా నిజమైనా రైతులకు సరైనా సమాచారం కాని




సహాయసాకారాలు కాని చేయడం లేదనీ కొందరు రైతులు పేర్కోంటున్నారు.ఇక ఫెర్టీలైజర్,ఫెస్టీసైడ్ మందల దుకాణాల మాత్రం గ్రామ గ్రామాన ఏలాంటి అర్హత ,అనుభవం లేకున్నాఎదేచ్చగా షాపులు నడుస్తున్నట్లు కొంద్దరు ఆరోపిస్తూన్నారు. కొన్ని గ్రామాలలో నిరక్ష్యరాస్యులే ఫేర్టీలైజర్,షాపులను నడుపడం గమనార్హం.వ్యవసాయ అధికారులు మాత్రం పట్టి పట్టనట్లు వ్యవరిస్తున్నట్లు కొన్ని ఆరోపనలు వినిపిస్తున్నాయి.ఇక మర్పల్లి మండలంలో 100 క్వింటాళ్ళ శెనిగల విత్తనాలు ఫ్రీ సబ్సీడిపై రాగా ఏరైతుకు ఇచ్చారో ఎవ్వరు విత్తారో కూడా తెలియని అయేమయస్తితి ఉందనీ కొన్ని ఆరోపనలున్నాయి.వైన్స్‌ల వద్ద గుడాలకు అమ్ముకున్నారనే ఆరోపనలు మెండుగా వినిపిస్తూన్నాయి పై అధికారులు కొంత విచారణ చేపడుతే నిజనిజాలు బయటపడుతాయనీ కొందరు రైతులు పేర్కోంటున్నారు.

# ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి

**● మహాలక్ష్మితో ఆర్టీసీకి లాభాలు**
**● చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య**

చేవెళ్ల, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 12)ః గ్రామీణ ప్రాంత ప్రజలు ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేసేందుకు మొగ్గు చూపుతున్నారని, ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య ఆర్టీసీ అధికారులకు సూచించారు. హెచ్‌ఎండీఏ నిధులు రూ. 6కోట్లతో అత్యాధునిక హంగులతో నిర్మించిన నూతన బస్టాండ్‌ను బుధవారం అర్టీసీ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ రాజశేఖర్, ఆర్ఎం శ్రీలత, హెచ్ఎండీఏ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అప్పారావు, జిల్లా గ్రంథాలయ చైర్మెన్ మధు సూదన్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ.... జనాభా పెరుగుదలతో ప్రయాణికులకు ఇబ్బందులను గుర్తించి మాజీ ఎంపీ రంజిత్‌రెడ్డితో కలిసి నూతన బస్టాండ్ ఏర్పాటు చేసేందుకు కృషి చేశామన్నారు. నూతన బస్టాండ్‌కు హెచ్ఎండీఏ నిధులు రూ. 6కోట్లు మంజూరు చేయడంతో చేవెళ్లలో నూతన బస్టాండ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చేవెళ్లలో బస్‌డిపో ఏర్పాటుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో కృషి చేస్తానన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ రూ. 4వేల800 కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. ప్రతి స్టేజీ వద్ద ఆర్టీసీ బస్సులు ఆపాలని, ప్రజలకు మెరుగైన సేవలందించాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. చేవెళ్ల, శంకర్‌పల్లి వరకు మెట్రో పాస్ సౌకర్యం కల్పించాలన్నారు. అనంతరం అర్టీసీ అధికారులతో ఎమ్మెల్యే బస్సులో కొద్ది దూరం ప్రయాణం చేశారు. ఈకార్యక్రమంలో ముడిమ్యాల సహకార సంఘం చైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి, మార్కెట్‌కమిటీ చైర్మెన్, వైస్ చైర్మెన్ గడ్డమీది పెంటయ్యగౌడ్, బ్యాగరి రాములు, గుడిమల్కాపూర్ మార్కెట్‌కమిటీ డైరెక్టర్లు పాండు, లక్ష్మారెడ్డి, డైరెక్టర్లు పడాల రాములు, జనార్దన్, సీనియర్ నాయకులు జనార్దన్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు కార్తీక్‌రెడ్డి, నాయకులు మంగలి యాదగిరి, కాంట్రాక్టర్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



బస్టాండ్ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే




మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

# శివ పూజలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న స్పీకర్ ప్రసాద్ కుమార్

వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 12)ఃమహాశివుడి కటాక్షంతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో సుబిక్షంగా వర్ధిల్లాలని తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం వికారాబాద్ మండల పరిధిలోని పీలారం గ్రామంలో నిర్వహించిన మహా శివుడి పడి పూజ కార్యక్రమంలో పాల్గొని అభిషేకం నిర్వహించారు. ప్రతి ఒక్కరు ఆద్యాత్మిక దైవ చింతన అలవర్చుకోవాలని తెలిపారు. ఆయనతో పాటు జిల్లా పరిషత్ మాజీ సభ్యులు మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కీసరలో 71 మందికి
# ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ

**● అర్హులందరికీ ఇళ్లు అందజేస్తామన్న చీఫ్ విప్ మహేందర్ రెడ్డి ● పాల్గొన్న టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 12)ః రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ నిరుపేదకు ఇల్లు అందించేందుకు కట్టుబడి ఉందని తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కీసర మండలం లోని కీసర, చీర్యాల గ్రామాల్లో అర్హులైన 71 మందికి ఇందిరమ్మ ఇళ్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథులుగా టీపీసీసీ ఉపాధ్యక్షు డు, కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ మేడ్చల్ ఎమ్మెల్యే మలిపెద్ది సుదీర్ రెడ్డి, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్, డిసిసి అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు నక్కా ప్రభాకర్ గౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు కోలా కృష్ణా యాదవ్, చీర్యాల గ్రామ మాజీ సర్పంచ్ తుంగ ధర్మేందర్, మాజీ ఉపసర్పంచ్ తిరుమల రెడ్డి, మండల తహసీల్దార్ అశోక్ కుమార్ పాల్గొన్నారు. అదనంగా, మండల పిఏసీఎస్ వైస్ చైర్మన్ పన్నాల బుచ్చి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు కర్రె బాలమని, రామిడి స్వప్న, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రామిడి విజయ్ రెడ్డి, జూపల్లి రవీందర్, మాజీ ఎంపీటీసీలు రమేష్ గుప్తా, జంగయ్య యాదవ్, పార్టీ శ్రేణులు తదితరులు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, ఇల్లు లేని ప్రతి అర్హుడికి ఇందిరమ్మ ఇల్లు అందజేస్తామని తెలిపారు. ఈ పథకం కింద ప్రభుత్వం మౌళిక వసతులు, మంచినీటి సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని వివరించారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం ఇంకా కొనసాగుతోందని, మిగిలిన అర్హులకు త్వరలో ఇళ్లను అందజేస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది.

# కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిక



కొడంగల్, ఫిబ్రవరి 12 (మేజర్‌న్యూస్): కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి సమక్షంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ నుంచి 30 మంది బీఆర్ ఎస్‌లో చేరినట్లు చిన్ననందిగామ గ్రామ కమిటీ అధ్యక్షుడు టి.మల్లేశ్ తెలిపారు. పార్టీలో చేరిన తలారి సాయప్ప, విజయ్‌కుమార్, విజయప్ప, సురేశ్, భీమయ్య, పెద్ద భీమయ్య, మజీద్, అంజప్ప, యాదప్ప, నరేశ్, భారత ప్ప, ఆశప్ప, నర్సప్ప, పెద్ద సాయప్ప, శ్రీనివాస్, గోవింద్, అంజిలప్ప, అనంతప్పలను మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి కండువాలతో ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సిద్దప్ప తదితరులు పాల్గొన్నారు.

# కీసరగుట్ట ఆలయ ట్రస్టు బోర్డు నూతన పాలక మండలి ప్రమాణ స్వీకారం

- ముఖ్య అతిథిగా చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి
- ప్రత్యేక అతిథిగా టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్
- శివరాత్రి బ్రహ్మోత్సవాల కోసం భారీ ఏర్పాట్లు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/కీసర, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 12)ః కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం నూతన పాలక మండలి ప్రమాణ స్వీకారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మరియు టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.మేడ్చల్ మార్కెట్ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుదీర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి, రాష్ట్ర నాయకుడు నక్కా ప్రభాకర్ గౌడ్ తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**నూతన పాలక మండలి సభ్యులు:**

చైర్మన్: తాటకం నారాయణ శర్మసభ్యులు: కౌకుట్ల కృష్ణారెడ్డి, కందాడి రాజిరెడ్డి, పోచమైన రాజు, రెడ్డబోయిన ప్రవీణ్ కుమార్, మొరుగు ముత్యాలు, జూపల్లి సాయిలు, దుందిగల్ల దుర్గాప్రసాద్ గౌడ్, సామల అమరేందర్, నల్లోల్ల కుమార్, సగ్గు అనిత, రాపోలు శంకరయ్య.దేవస్థానం ప్రధాన అర్చకుడు జి. వెనుతల బలరాం శర్మ ఎక్స్-అఫీషియో సభ్యుడిగా కొనసాగనున్నారు.



**శివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు:**

ఈ నెల 24 నుంచి ప్రారంభమయ్యే శివరాత్రి బ్రహ్మోత్సవాలకు భారీ భక్తుల రాకను అంచనా వేస్తూ ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేస్తోంది.
6 లక్షల మంది భక్తుల రాకను దృష్టిలో ఉంచుకుని సన్నాహాలు
350 ఆర్టీసీ బస్సులు – భక్తుల రవాణా సౌకర్యం కోసం
8 ఉచిత బస్సులు – బస్ స్టాప్ నుండి గుట్ట పైకి ప్రత్యేక సదుపాయం
40 మంది అధికారుల పర్యవేక్షణలో 1800 మంది పోలీసులతో భద్రతా ఏర్పాట్లు
పార్కింగ్, మంచినీటి సదుపాయాలు, వైద్య సేవలు, పారిశుద్ధ్యం పటిష్టంగాభక్తుల సౌకర్యానికి ప్రాధాన్యం ఇస్తున్నాం. ఆలయ అభివృద్ధికి పాలక మండలి కృషి చేయాలి అని చీఫ్ విప్ మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వంశ పారంపర్య ధర్మకర్తలు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# 15న రవాణా శాఖామంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ దిష్టిబొమ్మ దగ్ధం

- ఆటో డ్రైవర్ల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గం
- 24 న ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కరానికి అఖిల పక్ష సమావేశం
- తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్స్ జేఏసీ

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న ఆటో డ్రైవర్ల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గం అని తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్స్ జేఏసీ నేతలు మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ తమ ఎన్నికల మానిఫెస్టోలో ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి, నెరవేర్చకుండా అన్యాయం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ మేరకు హిమాయత్ నగర్, సత్యనారాయణ రెడ్డి భవన్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్స్ జేఏసీ నేతలు బి. వెంకటేశం (ఏఐటీయూసీ), పి. శ్రీకాంత్ (సి.ఐ.టి.యు) ఎంఏ. సలీం, ఎండి. నజీర్ (యు.టి.ఏ.డబ్ల్యూ.ఏ), నిరంజన్ (బి.ఆర్.టి.యు), వి. ప్రవీణ్ (టియుసిఐ), రామ్ రెడ్డి (ఐ.ఎఫ్.టి.యు) సిహెచ్. జంగయ్య, ఎస్. అశోక్, ఏం. శ్రీనివాస్, ఏం. కృష్ణ (ఏఐటీయూసీ) తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్స్ జేఏసీ కన్వీనర్ బి. వెంకటేశం మాట్లాడుతూ... 2014 నుండి ఆటో డ్రైవర్ల సమస్యలను గత బిఆర్ఎస్ ప్రభుత్వం పరిష్కరించకుండా మోసం చేస్తే, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా తమ సమస్యల పట్ల మోసపూరిత వైఖరి అవలంబిస్తోందని ఆరోపించారు. సమస్యల పరిష్కారం కోసం గత కొంత కాలంగా తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్స్ జేఏసీ చేస్తున్న ఆందోళనను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పట్టించుకోకుండ దాటవేస్తుండడం అన్యాయమన్నారు. ఆటో డ్రైవర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ సంవత్సరానికి రూ. 12 వేల ఆర్థిక సహాయం, ఇంధన చార్జీల పెంపునకు అనుగుణంగా ఆటో మీటర్ చార్జీలు పెంచడం, రవాణారంగా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు, కొత్త ఆటో పర్మిట్ల మంజూరు, రాష్ట్ర ప్రభుత్వమే రవాణా అప్ ఏర్పాటు, స్కూల్ వ్యాన్లు, ఓలా, రాపిడో, ఉబెర్ ద్విచక్ర వాహనాలు, ఇతర జిల్లాల ఆటో లను నిషేదించాలని వంటి న్యాయమైన జేఏసీ డిమాండ్ లు ఉన్నాయని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి పరిష్కరించాలని, లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్త ఆందోళనలను తీవ్రతరం చేస్తామని అయన హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వ మొండి వైఖరి నిరసిస్తూ, ఈ నెల 15 న హైదరాబాద్ నారాయణగూడ ఫ్లై ఓవర్ కింద రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దిష్టిబొమ్మ ను దగ్ధం చేస్తున్నామని, అలాగే ఈ నెల 24 న ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కరానికి బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అఖిల పక్ష సమావేశం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ రెండు కార్యక్రమాలకు ఆటో డ్రైవర్లు అందరు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనీ బి. వెంకటేశం విజ్ఞప్తి చేసారు

# ఆరోగ్య సంరక్షణలో నిరంతర పెట్టుబడి అవశ్యం

**- గీతంలో నిర్వహించిన అంతర్జాతీయ సదస్సు - ప్రారంభోత్సవంలో స్పష్టీకరించిన ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ ఆకెళ్ల**

హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: ఆరోగ్య సంరక్షణలో నిరంతర పెట్టుబడి అవశ్యమని, ఇది ఉత్పాదకతను పెంచడంతో పాటు ప్రజారోగ్యం మెరుగుపరచడం, అసమానతలను తగ్గించడం వంటి దీర్ఘకాలిక సామాజిక ప్రయోజనాలకు దారితీస్తుందని డాక్టర్ రెడ్డీస్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ లైఫ్ సైన్సెస్ వ్యవస్థాపక డైరెక్టర్ డాక్టర్ ఆకెళ్ళ వెంకటేశ్వర్లు అభి.ప్రాయ పడ్డారు. హైదరాబాద్ లోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో బుధవారం 'ఫార్మాస్యూటికల్, ఆరోగ్య శాస్త్రాలలో సమగ్ర ధోరణులు' అనే అంశంపై నిర్వహిస్తున్న మూడు రోజుల అంతర్జాతీయ సదస్సు ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆరోగ్య సంరక్షణ రంగంలో ఆలోచనలు, ఆవిష్కరణల యొక్క శక్తివంతమైన మార్పిడికి వేదికగా ఈ సదస్సు ఉపకరిస్తోంది. ఆర్థిక పరిమితులు, రాజకీయ సమస్యలు, మౌలిక సదుపాయాలు, శిక్షణ పొందిన శ్రామిక శక్తి వంటి సవాళ్లను ప్రపంచ ఆరోగ్య సంరక్షణ రంగం (యూహెచ్ సీ) ఎదుర్కొంటోందని డాక్టర్ ఆకెళ్ళ తెలిపారు. యూహెచ్ సీని ప్రోత్సహించడంలో కీలకమైన సాధనాలుగా కృత్రిమ మేధస్సు (ఏఐ), డిజిటల్ హెల్త్ కేర్, టెలిమెడిసిన్, వ్యక్తిగతీకరించిన వైద్యం వంటి వినూత్న పరిష్కారాలను ఆయన సూచించారు. ప్రతి పౌరుడికీ మందులు సరమైనవి గా ఉండేలా మనం నిర్ధారించుకోవాలని డాక్టర్ ఆకెళ్ళ స్పష్టీకరించడంతో పాటు ఈ ప్రయత్నంలో సహకరించాలని శాస్త్రీయ సమాజానికి ఆయన పిలుపునిచ్చారు. ఆత్మీయ అతిథిగా పాల్గొన్న సీడీఎస్ సీవో హైదరాబాద్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎ.రామ్ కిషన్ మాట్లాడుతూ,సామాన్య రోగులకు మంచి ఔషధం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ,విశ్వవ్యాప్తంగా దాదాపు 7,129 వ్యాధులు ఉండగా,అందులో 85 అతి ప్రమాదకరమైనవన్నారు. ఆరోగ్య సంస్కరణలు, క్లినికల్ ట్రయల్స్, పరిశోధనలలో భారత ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ఆయన వివరించారు. నాణ్యత, భద్రత, సామర్థ్యాన్ని నిర్ధారించడం ద్వారా సామాన్య జనాభా కోసం నూతన చికిత్సా ఔషధాలను అభివృద్ధి చేయడానికి విద్యా సంస్థలు ,పరిశ్రమ, నియంత్రణ సంస్థల మధ్య అంతరాన్ని తగ్గించే సమగ్ర విధానం ఆవశ్యకతను ఆయన నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫార్మసీ డీన్ ప్రొఫెసర్ జగత్తరన్ దాస్, ప్రోవీసీ ప్రొఫెసర్ డీ.ఎస్. రావు తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ రెడ్డీస్ ప్రధాన శాస్త్రవేత్త ప్రొఫెసర్ పరిమల్ మిశ్రా, హైదరాబాద్ నైపర్ డీన్ ప్రొఫెసర్ శ్రీనివాస్ నందూరి, పంజాబ్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ వినోద్ కుమార్, క్రోయేషియాలోని సెంటర్ ఫర్ ఇన్ఫర్మేటిక్స్ శాస్త్రవేత్త డాక్టర్ జురికా నోవాక్ వంటి నిపుణులు పలు అంశాలపై ప్రసంగించారు. తొలుత, జ్యోతి ప్రజ్వలన చేసి అబ్ స్ట్రాక్ట్ పుస్తకాన్ని అతిథులు ఆవిష్కరించడంతో ఈ మూడు రోజుల సదస్సు శ్రీకారం చుట్టుకుంది. సదస్సు నిర్వాహకులు డాక్టర్ ప్రతీక్ పాఠక్, డాక్టర్ అశిష్ రంజన్ ద్వివేది స్వాగతవచనాలు పలుకగా, ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా ఫార్మసీ విద్యార్థిని స్వప్నిక చేసిన కూచిపూడి నృత్యం, అధ్యాపకుడు డాక్టర్ గటాడి శ్రీకాంత్ ప్రార్థనా గీతం ప్రేక్షకులను అలరించాయి.

## మేడ్చల్ ఆర్టీఏ మెంబర్‌గా భీమిడి జైపాల్ రెడ్డి నియామకం



నియామక పత్రం అందజేస్తున్న ఇన్స్పెక్టర్ శ్రీనివాస్

శామీర్‌పేట, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 12)ః మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా రీజినల్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ (ఆర్టీఏ) మెంబర్ గా తూము కుంట మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమిడి జైపాల్ రెడ్డి నియమితులయ్యారు. బుధవారం ఆర్టీఏ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ భీమిడి జైపాల్ రెడ్డి నివాసానికి వెళ్లి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి మాట్లాడుతూ, తనపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించినందుకు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌కి, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ నాయకత్వానికి, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

## పెద్దమ్మ తల్లి ఆలయంలో అన్నదానం



అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

శామీర్ పేట, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 12)ః తూము కుంట మున్సిపాలిటీ పరిధిలోని ఉప్పరపల్లి పెద్దమ్మతల్లి ఆలయంలో శ్రీ పెద్దమ్మ తల్లి అన్న ప్రసాద సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడంతోపాటు, భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. సమీప గ్రామాల భక్తులు పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులు అమ్మవారిని దర్శించుకుని, ప్రేమతో సమర్పించిన అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

## నేడు రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం : ఎంపీడీవో సరిత



కందుకూరు, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 12): రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక ఎన్నికలకు సమాయత్తం అవుతుంది. ఈ మేరకు గురువారం ఉదయం 11 గంటలకు మండల పరిషత్ సమావేశ మందిరంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఉంటుందని ఎంపీడీవో సరిత బుధవారం పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని ఎంపీటీసీ ఎన్నికల కొరకు డ్రాఫ్ట్, పోలింగ్ స్టేషన్‌ల జాబితా తయారు చేయడానికి ఎన్నికల సంఘం ఆదేశాలు ఇచ్చారని పేర్కొన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు డ్రాఫ్ట్, పోలింగ్ స్టేషన్ల జాబితా సిద్ధం చేశామన్నారు. ఇట్టి జాబితాను మండంలోని రాజకీయ పార్టీల ప్రతినిధులుతో సమావేశం నిర్వహించామని, అభ్యంతరాలు ఉంటే స్వీకరించి సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగిందని ఎంపీడీవో తెలిపారు.

## నల్ల పోచమ్మ' ఆలయాన్ని దర్శించిన 'నందికంటి శ్రీధర్'

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి విద్యుత్ సబ్ స్టేషన్ లోని శ్రీ శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారిని బుధవారం తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నందికం టి శ్రీధర్ దర్శించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ ముత్యం వెంకన్న గౌడ్ ఆధ్వర్యంలో రూపొందించబడిన క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్ర మంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయ కులు వంశీ ముదిరాజ్, సూర్యప్రకాష్, వి.శ్రీని వాస్ గౌడ్, సిలుముల కిరణ్ కుమార్, నాగ రాజ్ గౌడ్, వేణు, సతీష్, రాములు, తదితరులు పాల్గొన్నారు.